## సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.16-05-2017 మంగళవారం ఉదయం గం.10.30 ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,<br>విజయవాడ, తేది: 08-05-2017.

సెక్రటరీ i/c.,<br>విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎజెండా

1/1 - ది.18-02-2017న శనివారమునాడు జరిగిన ప్రత్యేక (బడ్జెట్) సర్వ సభ్య సమావేశపు తీర్మానమును మరియు ది.21-02-2017న మంగళవారంనాడు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపర్చుట గురించి.

2/2 - విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/3 - దరఖాస్తుదారులు 1) శ్రీ ముప్పవరపు నాగేశ్వరరావు, తండ్రి: లేటు ముప్పవరపు కోటేశ్వరరావు, 2) శ్రీ ముప్పవరపు భరత్ చౌదరి, తండ్రి: లేటు ఎమ్.రవి చౌదరి, తమ దరఖాస్తులో పటమటలోని ఆర్.ఎస్. నెం.210/3, సమీప డోరు నెం.74-14-40/1,2, నివాస ఉపయోగం నుండి వాణిజ్య (కమర్షియల్) ఉపయోగమునకు భూమి వినియోగ మార్పిడి చేయవలసినదిగా కోరియున్నారు.

ఇందుపై తెలియజేయునది సదరు స్థలం మొత్తం 873.38 చ.మీ.లు, ఆర్.ఎస్. నెం.210/3, సమీప డోరు నెం.74-14-40/1, 2 పటమటలో వున్నది. ప్రతిపాదిత స్థలమునకు పడమర వైపు గల రోడ్డు వెడల్పు ప్రస్తుతం సదరు స్థలం వద్ద 70'-0" అడుగులు వున్నది. సదరు రోడ్డు మాస్టరు ప్లాను ప్రకారం ZDP రోడ్డుగా వున్నది. టౌన్ సర్వేయర్ గారి రిమార్కుల ప్రకారం మొత్తం ప్రైవేటు స్థలం 873.38 చ.మీ. ఆర్.ఎస్. నెం.210/3 పటమటలో వున్నట్లు సదరు స్థలములో ప్రభుత్వ భూమి ఆక్రమణ ఏదియు లేనట్లు మరియు కొలతలు, రోడ్డు కొలతలు రికార్డుల ప్రకారం మరియు నేలపై సరిపోయినట్లు తెలిపియున్నారు.

జోనల్ డెవలప్మెంటు ప్లాను (ZDP) ప్రకారం సదరు స్థలం రెసిడెన్షియల్ ఉపయోగంగా మార్క్ చేయబడినది. మరియు పడమర వైపున ఇప్పటికీ 70'-0" అడుగుల వెడల్పు రోడ్డు వున్నది. సదరు స్థలం పరిసర ప్రాంతములో చిన్న షాపులు కూడా వున్నవనియు అభివృద్ధి చెందిన 70'-0" అడుగుల రోడ్డు కలిగి మరియు సదరు రోడ్డు మాస్టర్ ప్లాను ప్రకారం భవిష్యత్తులో 80'-0" రోడ్డుగా వెడల్పు చేయుటకు నిర్ణయింపబడినది. సదరు రోడ్డు స్థలమునకు దారి కలిగి వున్నది. సదరు ఏరియా వాణిజ్య భవనాల నిర్మాణంలో అభివృద్ధి చెంది వున్నది. గతంలో చాలాకాలం క్రితం నివాసయోగ్యంగా ఉపయోగించబడి వున్నది. సదరు స్థలం వాణిజ్య యోగ్యంగా చేయు అవకాశం వున్నది.

ఇందుపై పటమట ఆర్.ఎస్. నెం.210/3 లోని మొత్తం 873.38 చ.మీ. ల స్థలం దరఖాస్తుదారులు కోరిన విధంగా నివాస వినియోగం నుండి వాణిజ్య వినియోగమునకు భూ వినియోగ మార్పిడి చేయుటకు నిర్ణీత ఫీజు వసూలుచేసి కమీషనరు, సి.ఆర్.డి.ఏ.,

విజయవాడ వారికి ది.28-11-2014న లేఖ ద్వ్రాయగా కమీషనరు, సి.ఆర్.డి.ఏ వారు నెం.CRDA-11025/5/2016-AD-9, dt.25-5-2016 గల లేఖలో ప్రభుత్వం వారు G.O.Ms.No.95 MA&UD వారు ది.23-4-2016 గల ఉత్తర్వులలో భూ వినియోగ మార్పిడి అధికారాలను CRDA పరిధిలో CRDA వారికి డెలిగేట్ చేసి వున్నట్లు తెలుపుచూ భూ వినియోగ మార్పిడి (CLU) దరఖాస్తులను నిర్ణీత ఫార్మేట్‌లలో పూర్తి చేసి ఈ క్రింద తెలిపిన వాటితో ప్రతిపాదన పంపవలసినదిగా కోరి వున్నారు.

1) కౌన్సిల్ తీర్మానం

2) ట్రాఫిక్ అసెస్మెంట్ రిపోర్టు

కావున, పటమట ఆర్.ఎస్.నెం.210/3 లోని మొత్తం 873.38 చ.మీ.ల స్థలం దరఖాస్తుదారులు 1) శ్రీ ముప్పవరపు నాగేశ్వరరావు, తండ్రి: లేటు ముప్పవరపు కోటేశ్వరరావు; 2) శ్రీ ముప్పవరపు భరత్ చౌదరి, తండ్రి: లేటు ఎమ్.రవి చౌదరి కోరిన విధంగా నివాస ఉపయోగము నుండి వాణిజ్య ఉపయోగమునకు భూమి వినియోగ మార్పిడి చేయుటకు ప్రతిపాదనను కమీషనరు, CRDA వారికి పంపుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.G2-134139/2016)
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.464, తేది: 21-02-2017 నందు వాయిదా వేయడమైనది)

4/4 - దరఖాస్తుదారు 1) శ్రీ నర్రావుల వెంకట రమణ - తండ్రి: కన్నయ్య, 2) శ్రీమతి నర్రావుల పద్మ - భర్త: శ్రీ వెంకట రమణ, 3) కుమారి నర్రావుల అలేఖ్య - తండ్రి: శ్రీ వెంకట రమణ, 4) కుమారి నర్రావుల అమూల్య - తండ్రి: శ్రీ వెంకట రమణ తమ దరఖాస్తులో పటమటలోని ఆర్.ఎస్.నెం.199/1, 197/7G, యనమలకుదురు లాకుల రోడ్డు, పటమటలోని మొత్తం 1647.67 చ.మీ. ల స్థలమును నివాస ఉపయోగం నుండి వాణిజ్య ఉపయోగమునకు భూమి వినియోగ మార్పిడి చేయవలసినదిగా కోరియున్నారు.

టౌన్ సర్వేయరు గారి రిమార్కుల ప్రకారం సదరు స్థలం మొత్తం 1647.67 చ.మీ. లు ఆర్.ఎస్.నెం.199/1, 197/7G, యనమలకుదురు లాకుల రోడ్డు, పటమటలో వున్నది. సదరు స్థలం తూర్పు వైపు రోడ్డు ప్రస్తుతం 70'-0" గా వున్నది. సదరు రోడ్డును 80'-0" అడుగుల వెడల్పు చేయుటకుగాను అర్జీదారుని స్థలములో 41.84 చ.గ. లు స్థలము మినహాయించి ప్లాను నందు చూపించినారు. సదరు రోడ్డు మాస్టరు ప్లాను ప్రకారం ZDP రోడ్డుగా వున్నది. మొత్తం ప్రైవేటు స్థలం మొత్తం 1647.67 చ.మీ.ల స్థలం ఆర్.ఎస్.నెం.199/1, యనమలకుదురు లాకుల రోడ్డు, పటమటలో వున్నట్లు సదరు స్థలములో ప్రభుత్వ భూమి ఆక్రమణ ఏదియూ లేనట్లు మరియు కొలతలు, రోడ్డు కొలతలు రికార్డుల ప్రకారం మరియు నేలపై సరిపోయినట్లు తెలిపియున్నారు.

జోనల్ డెవలప్‌మెంట్ ప్లాను (ZDP) ప్రకారం సదరు స్థలం నివాస ఉపయోగముగా మార్క్ చేయబడినది. ప్రస్తుతం సదరు ఏరియా వాణిజ్య భవనాల నిర్మాణములతో అభివృద్ధి చెంది వున్నది. గతంలో చాలా కాలం క్రితం నివాస వినియోగముగా ఉపయోగించబడి వున్నది. సదరు స్థలం వాణిజ్య యోగ్యంగా చేయు అవకాశం వున్నది.

ఇందుపై ఆర్.ఎస్.నెం.199/1, 197/7G, యనమలకుదురు లాకుల రోడ్డు, పటమట లోని మొత్తం 1647.67 చ.మీ.ల స్థలం దరఖాస్తుదారులు కోరిన విధంగా నివాస వినియోగం నుండి వాణిజ్య వినియోగమునకు భూ వినియోగ మార్పిడి చేయుటకు నిర్ణీత ఫీజు వసూలు చేసి కమీషనరు, సి.ఆర్.డి.ఏ., విజయవాడ వారికి ది.7-10-2015న లేఖ ద్వ్రాయగా, కమీషనరు, సి.ఆర్.డి.ఏ., వారు నెం.AP.CRDA-11025/5/2016-AD.9, ది.25-5-2016 గల లేఖలో ప్రభుత్వం వారు G.O.Ms.No.95 MA&UD వారు 23-4-2016 గల ఉత్తర్వులలో భూ వినియోగ మార్పిడి అధికారాలను AP.CRDA వారికి డెలిగేట్ చేసినట్లు తెలియజేసినారు. మరియు Rc.No.CLU/ZAD/1236/2015/VJA, ది.29-9-2016 లేఖ ద్వారా భూ వినియోగ మార్పిడి (CLU) దరఖాస్తులను నిర్ణీత

ఫార్మేట్లలో పూర్తిచేసి ఈ క్రింద తెలిపిన వాటితో ప్రతిపాదన పంపవలసినదిగా కోరియున్నారు.

1) కౌన్సిల్ తీర్మానము.

కావున R.S.No.199/1, 197/7G, యనమలకుదురు లాకుల రోడ్డు, పటమటలోని మొత్తం 1647.67 చ.మీ.ల స్థలం దరఖాస్తుదారులు శ్రీ నర్రావుల వెంకట రమణ మరియు ఇతరులు కోరిన విధంగా నివాస ఉపయోగం నుండి వాణిజ్య ఉపయోగమునకు భూమి వినియోగ మార్పిడి చేయుటకు ప్రతిపాదనను కమీషనరు, సి.ఆర్.డి.ఏ వారికి పంపుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.G1-140280/2015)

(కౌన్సిల్ వారి తీర్మానము నెం.550, తేది: 21-02-2017 నందు వాయిదా వేయడమైనది)

5/5 - దరఖాస్తుదారులు శ్రీ నాదెళ్ళ ఫణి, మేనేజింగ్ పార్టనర్, వి.బి.సి. డెవలపర్స్ వారు తమ దరఖాస్తులో గురునానక్ నగర్, అంబేద్కర్ కాలనీ, 3వ లైను ఆర్.ఎస్.నెం.395/3, డోర్ నెం.54-20/6-9 లోని మొత్తము 734.44 చ.మీ. స్థలమును నివాస ఉపయోగము నుండి వాణిజ్య (కమర్షియల్) ఉపయోగమునకు వినియోగ మార్పిడి చేయవలసినదిగా కోరియున్నారు.

ఇందుపై తెలియచేయునది సదరు స్థలము గుణదల గ్రామములోని రీ.సర్వే నెం.395/3 నందు భాగము అయి Dry land గా సర్వే రికార్డులయందు వున్నది. సదరు స్థలము విస్తీర్ణము 878.42 చ.గ.లు లేక 734.44 చ.మీ.లు అయివున్నది. ప్రతిపాదిత స్థలమునకు పడమర వైపున గల ఆంధ్రా లయోల కళాశాల రోడ్డు వెడల్పు సదరు స్థలము వద్ద ఉత్తరం వైపు 82'-0", దక్షిణం వైపు 80'-0" అడుగులు అయి వున్నది మరియు ఉత్తరం వైపున గల రోడ్డు వెడల్పు తూర్పు వైపు 29'-6" + 1'-0" = 30'-6", పడమర వైపు 31'-6" అయి వున్నది. ప్రతిపాదిత స్థలమునందు ఏ విధమైన ప్రభుత్వ భూమి ఆక్రమణ లేదు.

జోనల్ డెవలప్మెంట్ ప్లాన్ (ZDP) ప్రకారం సదరు స్థలము రెసిడెన్షియల్ ఉపయోగంగా మార్క్ చేయబడినది. సదరు ఏరియా వాణిజ్య భవనాల నిర్మాణాలతో అభివృద్ధి చెందివున్నది. గతంలో చాలా కాలం క్రితం నివాసయోగ్యముగా ఉపయోగించబడి వున్నది. సదరు స్థలము వాణిజ్య యోగ్యంగా చేయు అవకాశం వున్నది.

ఇందుపై గుణదల ఆర్.ఏస్.నెం.395/3లోని మొత్తం 878.42 చ.గ.లు లేక 734.44 చ.మీ.లు స్థలము దరఖాస్తుదారులు కోరిన విధంగా నివాస వినియోగం నుండి వాణిజ్య వినియోగమునకు భూ వినియోగ మార్పిడి చేయుటకు కమీషనర్, CRDA వారు నెం.CRDA-11025/5/2016-AD.9, ది.25.5.2016 గల లేఖలో ప్రభుత్వం వారు G.O.Ms.No.95 M.A. & U.D. వారి ది.23.4.2016 గల ఉత్తర్వులలో భూ వినియోగమార్పిడి అధికారాలను CRDA పరిధిలో CRDA వారికి డెలిగేట్ చేసి వున్నట్లు తెలుపుచూ భూ వినియోగమార్పిడి (CLU) దరఖాస్తులను నిర్ణీత ఫార్మెట్‌లలో పూర్తిచేసి ఈ క్రింద తెలిపిన వాటితో ప్రతిపాదన పంపవలసినదిగా కోరివున్నారు.

1. కౌన్సిల్ తీర్మానము.

2. ట్రాఫిక్ అసెస్మెంట్ రిపోర్టు.

కావున, గుణదల ఆర్.ఏస్.నెం.395/3లోని డోర్ నెం.54-20/6-9 మొత్తం 878.42 చ.గ.లు లేక 734.44 చ.మీ.లు స్థలము దరఖాస్తుదారుడైన శ్రీ నాదెళ్ళ ఫణి, మేనేజింగ్ పార్టనర్, వి.బి.సి. డెవలపర్స్ వారు కోరిన విధంగా నివాస ఉపయోగం నుండి వాణిజ్య ఉపయోగమునకు భూమి వినియోగ మార్పిడి చేయుటకు ప్రతిపాదనను

కమీషనరు, CRDA వారికి పంపుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి2-124883/2016)

(కౌన్సిల్ వారి తీర్మానము నెం.552, తేది: 21-02-2017 నందు వాయిదా వేయడమైనది)

6/6 - దరఖాస్తుదారులు శ్రీ వల్లూరు వెంకట రామకృష్ణ, తండ్రి: లేటు వి.వెంకటేశ్వర రావు తమ దరఖాస్తులో పటమటలంకలోని ఎన్.టి.ఎస్. నెం.71 పార్టు (పాతది), ఎన్.టి.ఎస్. నెం.1258 పార్టు (కొత్తది) సమీప డోర్ నెం.40-5-6ఎ, రెసిడెన్షియల్ రిక్రియేషన్ (పార్కు) ఉపయోగం నుండి వాణిజ్య (కమర్షియల్) ఉపయోగమునకు భూమి వినియోగ మార్పిడి చేయవలసినదిగా కోరియున్నారు.

ఇందుపై టౌన్ సర్వేయర్ గారి రిమార్కుల ప్రకారం మొత్తం ప్రైవేట్ స్థలముగా వున్నది. సదరు స్థలము భూమి తనిఖీ చేయగా, మొత్తము ఎకరాలు 3.61 సెంట్లు మరియు 14609.6 చ.మీ. లుగా వున్నది. డిటైల్డ్ టౌన్ సర్వే ప్రకారము రెవెన్యూ వార్డు నెం.11, బ్లాకు నెం.23, ఎన్.టి.ఎస్. నెం.1258 అయి ప్రైవేటు స్థలముగా పటమటలంకలో వున్నది. ప్రతిపాదిత స్థలమునకు తూర్పు వైపున గల రోడ్డు వెడల్పు ఉత్తరం వైపు 49'-6" మరియు దక్షిణం వైపు 35'-6" మరియు దక్షిణం వైపున గల రోడ్డు వెడల్పు తూర్పు భాగములో 41'-0" మరియు పడమర భాగములో 40'-9" మరియు పడమర వైపున గల రోడ్డు వెడల్పు ఉత్తరం వైపు 23'-0" మరియు దక్షిణం వైపు 20'-0" వున్నది. సదరు స్థలములో ప్రభుత్వ భూమి ఆక్రమణ ఏదియూ లేనట్లు మరియు కొలతలు, రోడ్డు కొలతలు రికార్డుల ప్రకారం మరియు నేలపై సరిపోయినట్లు తెలిపియున్నారు.

జోనల్ డెవలప్మెంట్ ప్లాన్ (ZDP) ప్రకారం సదరు స్థలము రెసిడెన్షియల్ ఉపయోగంగా మార్క్ చేయబడినది. మరియు సదరు స్థలము సమీపములో చిన్న షాపులు కూడా వున్నవనియూ, అభివృద్ధి చెందిన రోడ్డు కలిగి మరియు సదరు రోడ్డు మాస్టరు ప్లాను ప్రకారం భవిష్యత్తులో సదరు స్థలము నుండి 297.45 చ.మీ. స్థలము నుండి రోడ్డు వెడల్పు చేయుటకు తీసుకొనబడునని తెలియజేయడమైనది. సదరు రోడ్డు స్థలమునకు దారి కలిగివున్నది. సదరు ఏరియా వాణిజ్య భవనాల నిర్మాణములో అభివృద్ధి చెందివున్నది. గతంలో చాలా కాలం క్రితం నివాస యోగ్యముగా ఉపయోగించబడివున్నది. సదరు స్థలము వాణజ్యయోగ్యముగా చేయు అవకాశము వున్నది.

సదరు దరఖాస్తును కమీషనర్, సి.ఆర్.డి.ఏ., వారు నెం.CLU/APO/444/2015, Dt.05-01-2017 గల లేఖలో ప్రభుత్వము వారు Memo No.31738/H1/2011-4, Dt.13-07-2012 ద్వారా జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారము కౌన్సిల్ వారి ఆమోదము తెలుపుతూ తీర్మానించబడిన తీర్మానము కాపీని జతపరచి కమీషనర్, AP, CRDA వారికి భూ వినియోగ మార్పిడి (CLU) దరఖాస్తులను పంపవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై డిటైల్డ్ టౌన్ సర్వే ప్రకారము రెవెన్యూ వార్డు నెం.11, బ్లాకు నెం.23, ఎన్.టి.ఎస్. నెం.1258 అయి ప్రైవేటు స్థలముగా పటమటలంకలోని మొత్తము ఎకరాలు 3.61 సెంట్లు మరియు 14609.6 చ.మీ. లు స్థలము దరఖాస్తుదారులు కోరిన విధంగా నివాస వినియోగం నుండి వాణిజ్య వినియోగమునకు భూ వినియోగ మార్పిడి చేయుటకు నిర్ణీత ఫీజు వసూలుచేసి కమీషనరు, సి.ఆర్.డి.ఏ. వారికి పంపుటకు నిర్ణీత ఫార్మేట్లలో పూర్తిచేసి ఈ క్రింది తెలిపిన వాటితో ప్రతిపాదన పంపవలసివున్నది.

1. కౌన్సిల్ తీర్మానము
2. ట్రాఫిక్ అసెస్మెంట్ రిపోర్టు.

కావున, పటమటలంకలోని ఎన్.టి.ఎస్. నెం.1258 అయి ప్రైవేటు స్థలముగా పటమటలంకలోని మొత్తము ఎకరాలు 3.61 సెంట్లు మరియు 14609.6 చ.మీ.లు

స్థలము శ్రీ వల్లూరు వెంకట రామకృష్ణ, తండ్రి: లేటు వి.వెంకటేశ్వర రావు కోరిన విధంగా రెసిడెన్షియల్ ఉపయోగము నుండి వాణిజ్య (కమర్షియల్) ఉపయోగమునకు భూమి వినియోగ మార్పిడి చేయుటకు ప్రతిపాదనను కమీషనరు, CRDA వారికి పంపుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుతూ ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి2-115000/2015)
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.553, తేది: 21-02-2017 నందు వాయిదా వేయడమైనది)

7/7 - యం.పి.యు.పి.యస్.పి. స్కూల్, నైనవరం, విజయవాడ రూరల్ మండలం నందు సెకండరీ గ్రేడ్ టీచరుగా పనిచేయుచున్న శ్రీ యం. వెంకటేశ్వరరావు గారు వారి నాన్నగారైన శ్రీ మారుతి సాంబశివశర్మ, హృదయ సంబంధిత వ్యాధితో బాధపడుచున్నారు. వారి ఆరోగ్య రీత్యా ఆయన తప్పనిసరిగా విజయవాడలో ఉండవలసి ఉన్నందున విజయవాడ నగరపాలక సంస్థ నందు ఏదైనా పాఠశాల యందు బదిలీ కోరుచున్నారు. కావున శ్రీ యం.వెంకటేశ్వరరావు, యస్.జి.టి గా ఆయన సర్వీసు విజయవాడ నగరపాలక సంస్థకు బదిలీ అగుటకు సంబంధించి No Objection Certificate కోరియున్నారు. కావున సదరు విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికెట్టు జారీచేయు విషయముపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.K2-145715/16)
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.560, తేది: 21-02-2017 నందు వాయిదా వేయడమైనది)

8/8 - యం.పి.యు.పి.యస్.పి. స్కూల్, నైనవరం, విజయవాడ రూరల్ మండలం నందు సెకండరీ గ్రేడ్ టీచరుగా పనిచేయుచున్న శ్రీమతి ఆర్.అరుణ కుమారి వారి భర్తగారైన శ్రీ యం.శ్రీనివాస్, ట్రావెల్ టికెట్ ఇన్స్పెక్టర్ గా సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ నందు పనిచేయుచున్నారు. ఆమె పిల్లల అవసరాల రీత్యా మరియు భర్త ఆరోగ్య రీత్యా వారిపై ఆమెకు బాధ్యత ఉన్నందున విజయవాడ నగరపాలక సంస్థ నందు ఏదైనా పాఠశాల యందు బదిలీ కోరుచున్నారు. కావున శ్రీమతి ఆర్.అరుణ కుమారి, యస్.జి.టి గా ఆమె సర్వీసు విజయవాడ నగరపాలక సంస్థకు బదిలీ అగుటకు సంబంధించి No Objection Certificate కోరియున్నారు. కావున సదరు విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికెట్ జారీచేయు విషయముపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.K2-147701/16)
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.562, తేది: 21-02-2017 నందు వాయిదా వేయడమైనది)

9/9 - యం.పి.యు.పి. స్కూల్, గుడివాడ మండలం, వలవర్తిపాడు గ్రామం, కృష్ణా జిల్లా నందు యస్.జి.టి.గా పనిచేయుచున్న శ్రీమతి పి. జ్యోతి మరియు రాజీవ్ గాంధీ నగరపాలక సంస్థ ఎలిమెంటరీ స్కూల్, రాజీవ్ నగర్, విజయవాడ నందు యస్.జి.టి. గా పనిచేయుచున్న శ్రీమతి కె.సునీత వీరిద్దరూ మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్ అండర్ స్పౌస్ కేస్ కొరకు దరఖాస్తు చేసుకోనియున్నారు. స్పౌస్ కేస్పై బదిలీ అగుటకు సంబంధించి No Objection Certificate కోరియున్నారు. కావున సదరు విషయమై అర్జీదారులకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికెట్ జారీచేయు విషయముపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.K2-157346/16)
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.564, తేది: 21-02-2017 నందు వాయిదా వేయడమైనది)

10/10 - యం.పి.యు.పి.యస్. స్కూల్, కడవకొల్లు, ఉయ్యూరు మండలం, కృష్ణా జిల్లా నందు సెకండరీ గ్రేడ్ టీచరుగా పనిచేయుచున్న శ్రీమతి బి.సువర్చల వారి భర్త గారైన శ్రీ బి.రాజేష్, యస్.జి.టి, జి.యస్.ఆర్.యం.సి. ఎలిమెంటరీ స్కూల్, విజయవాడ నందు 2010 నుండి పనిచేయుచున్నారు. ఇరువురూ వేరు వేరు చోట్ల పనిచేయుచున్నందువలన వారియొక్క పిల్లల యొక్క బాధ్యత ఉన్నందువలన శ్రీమతి బి.సువర్చల, యస్.జి.టి. గా తన సర్వీసు విజయవాడ నగరపాలక సంస్థకు బదిలీ అగుటకు సంబంధించి No Objection Certificate కోరియున్నారు. కావున సదరు విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికెట్ జారీచేయు విషయముపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.K2-100565/17)
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.565, తేది: 21-02-2017 నందు వాయిదా వేయడమైనది)

11/11- యం.పి.యు.పి. స్కూల్, కె.యన్. కానూరు (ఉర్దూ) పెనమలూరు మండలం, కృష్ణా జిల్లా నందు సెకండరీ గ్రేడ్ టీచరుగా పనిచేయుచున్న శ్రీమతి యం.డి. షమీమ్ వారి భర్తగారైన యస్.కె.జాన్‌బాబు, యస్.ఎ.పి.యస్.గా జడ్.పి.హెచ్. స్కూల్ నున్న, విజయవాడ రూరల్ మండలం నందు 2012 నుండి పనిచేయుచున్నారు మరియు వారియొక్క తల్లిదండ్రుల అనారోగ్య కారణము వలన భాదపడుచున్నారు. కావున వారిపై ఆమెకు బాధ్యత ఉన్నందువలన శ్రీమతి యం.డి.షమీమ్, యస్.జి.టి. గా ఆమె సర్వీసు విజయవాడ నగరపాలక సంస్థకు బదిలీ అగుటకు సంబంధించి No Objection Certificate కోరియున్నారు. కావున, సదరు విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికెట్ జారీచేయు విషయముపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.K2-100699/17)
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.566, తేది: 21-02-2017 నందు వాయిదా వేయడమైనది)

12/12 - అన్నపూర్ణాదేవి మున్సిపల్ కార్పోరేషన్ ప్రైమరీ స్కూల్, ఏలూరు నందు సెకండరీ గ్రేడ్ టీచరుగా పనిచేయుచున్న శ్రీమతి యు.సాత్వికదేవి వారి భర్తగారైన వి.వి.ఎల్. సీతారామ్ గారికి హృదయమునకు సంబంధించిన వ్యాధి వచ్చియున్నది. కావున ఆమె తరచూ వారి భర్త గారి వైద్య నిమిత్తము డాక్టర్ల పర్యవేక్షణలో ఉండవలసియున్నది. ఆమె సర్వీసు విజయవాడ నగరపాలక సంస్థకు బదిలీ అగుటకు సంబంధించి No Objection Certificate కోరియున్నారు. కావున సదరు విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికెట్ జారీచేయు విషయముపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.K2-145970/16)
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.567, తేది: 21-02-2017 నందు వాయిదా వేయడమైనది)

13/13- డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ఉత్తర్వులు 11140/2016/B-3-01, ది.17-2-2017 ప్రకారం విజయవాడ నగరపాలక సంస్థకు ఎస్.సి ఎస్.పి బడ్జెట్ నందు 2016-17 సంవత్సరమునకు అదనముగా రూ.1840.00 లక్షలు మంజూరు చేసి ఎస్.సి ఏరియాల నందు మౌళిక సదుపాయాల ఏర్పాటు చేయవలసినదిగా ఆదేశించడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థకు మంజూరు చేసిన రూ.1840.00 లక్షలలో, విజయవాడ సెంట్రల్ నియోజక వర్గమునకు 45 పనులు చేపట్టుటకు రూ.555.30 లక్షలు అదనపు నిధులు మంజూరు చేసియున్నారు.

పైన తెలిపిన 45 పనులలో రూ.50.00 లక్షలు పైబడిన 3 పనులు రూ.368.00 లక్షల విలువతో అంచనాలు తయారు చేయడమైనది. ఈ క్రింద తెలిపిన రూ.50.00 లక్షల పైబడిన 3 పనులను కౌన్సిల్ వారి ముందుంచటమైనది.

| *వరుస నెం.* | *పని వివరము* | *అంచనా రూ. లక్షలలో* |
|---|---|---|
| 1 | 53వ డివిజన్‌లో గల రైల్వే ట్రాక్‌కు సమాంతర రోడ్డును సింగ్‌నగర్ ఫ్లై-ఓవర్ నుండి ఎక్సెల్ ప్లాంటు కార్నర్ వరకు హాట్‌మిక్స్‌తో తారు రోడ్డును నిర్మించుటకు. (Rc.E11-106343/2017) | 80.00 |
| 2 | 53వ డివిజన్‌లో గల ఎమ్.కె. బేగ్ స్కూల్ రోడ్డును సింగ్‌నగర్ ఫ్లై-ఓవర్ నుండి ఎక్సెల్ ప్లాంటు రోడ్డు వరకు హాట్‌మిక్స్‌తో తారు రోడ్డును నిర్మించుటకు. (Rc.E11-106346/2017) | 88.00 |
| 3 | సెంట్రల్ నియోజక వర్గ పరిధిలో 5 ప్రాంతము లందు సాంకేతిక శిక్షణా కేంద్రములు నిర్మించుట. (Rc.E11-107255/2017) | 200.00 |

సదరు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ఉత్తర్వుల ప్రకారము పైన తెల్పిన 3 పనులకుగాను పరిపాలనా ఆమోదము కొరకు మరియు ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా టెండర్లు పిలుచుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.E11-106482/2017)

14/14 - 1. రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ నగరములో మెట్రో రైలు ప్రాజెక్టు ఏర్పాటుకు ఆమోదము తెలిపినారు. ఈ ప్రాజెక్టులో భాగంగా ఏలూరు రోడ్డు మరియు బందరు రోడ్డులలో మెట్రో రైల్ ప్రాజెక్టు నిర్మాణము చేపట్టబడును. ఈ ప్రాజెక్టు నిర్మాణము పూర్తి అగు వరకు ఏలూరు రోడ్డు మరియు బందరు రోడ్డులలో ట్రాఫిక్ సమస్య ఏర్పడును.

2. మెట్రో రైల్ ఎలైన్‌మెంటు ఏరియాలో ట్రాఫిక్ క్రమబద్దీకరించుటకుగాను మెట్రో రైల్ హై పవర్ కమిటీ వారు నగరములో పర్యటించి ఈ క్రింద పేర్కొనబడిన పనులను చేపట్టవలసినదిగా కోరియున్నారు. అందుపై ప్రాధమిక అంచనాలు తయారు చేసి ప్రభుత్వం వారికి తెలియచేయడమైనది.

| *క్రమ సంఖ్య* | *విషయము* | *అంచనా విలువ రూ. కోట్లలో* |
|---|---|---|
| 1 | 2 | 3 |
| 1 | ఆయుష్ హాస్పటల్ ముందు HT విద్యుత్ లైను క్రిందగా పంట కాలువ రోడ్డు నుండి రామవరప్పాడు రింగు వరకు రోడ్డు వేయుట. | 35.00 |
| 2 | బందరు రోడ్డు నుండి యనమలకుదురు రోడ్డు మీదుగా స్క్రూ బ్రిడ్జి వరకు రోడ్డు నిర్మాణము. | 10.00 |
| 3 | మహానాడు రోడ్డు బల్లెం వారి వీధి నుండి నేషనల్ హైవే వరకు రోడ్డు నిర్మాణము. | 6.00 |

| 1 | 2 | 3 |
|---|---|---|
| 4 | బందరు కాలువపై యనమలకుదురు దగ్గర, రామలింగేశ్వరనగర్ గుల్జార్ బ్రిడ్జి ప్రక్కన మరియు YVR హాస్పటల్ రోడ్డు దగ్గర 3 వంతెనల నిర్మాణము. | 30.00 |
| 5 | మధురానగర్ మరియు వాంబే కాలనీని కలుపుచూ సబ్ వే నిర్మాణము. | 12.00 |
| 6 | ఏలూరు కాలువపై పోలీస్ కంట్రోల్ రూమ్ దగ్గర 2 వంతెనలు మరియు తుమ్మలపల్లి క్షేత్రయ్య కళా క్షేత్రము దగ్గర 2 వంతెనల నిర్మాణము. | 44.00 |
| 7 | రైవస్ కాలువపై అలంకార్ సినిమా హాల్ దగ్గర వంతెన నిర్మాణము. | 15.00 |
| **మొత్తము =** | | **152.00** |

3. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం వారిని పైన పేర్కొనబడిన పనులు చేపట్టుటకు అవసరమగు రూ.152.00 కోట్ల నిధులను మరియు పరిపాలనా అనుమతులను కోరడమైనది. ఈ పనులకు సమగ్రమైన డిజైన్లు మరియు అంచనాలను తయారు చేయవలసినదిగా కన్సల్టెంట్ వారిని కోరడమైనది.

4. అందుపై రాష్ట్ర ప్రభుత్వము వారు పైన పేర్కొనబడిన పనులకు పరిపాలనా ఆమోదము తెలుపుచూ నిధులను హడ్కో వంటి తక్కువ వడ్డీకి నగదు మంజూరు చేయు ఆర్థిక సంస్థల నుంచి అప్పుగా తీసుకొనవలసినదిగా తెలిపియున్నారు. మరియు అప్పుకు రాష్ట్ర ప్రభుత్వం వారు హామీగా ఉండగలవారమని G.O.Rt.No.142, dt.13-3-2017న తెలిపియున్నారు. ఈ ప్రభుత్వ ఉత్తర్వులు రికార్డు నిమిత్తము మరియు అప్పు విషయముపై తగు నిర్ణయము తీసుకొనవలసినదిగా కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.CE-101594/2017)

15/15- శ్రీమతి ఎస్.నిర్మలా దేవి, BSRKMC ఉన్నత పాఠశాలలో H.M గా పని చేయుచూ తన వ్యక్తిగత కారణముల దృష్ట్యా ది.31-5-2017 నుండి స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగా కోరియున్నారు. ఆమె యొక్క అర్జీపై ఆఫీసు వారు ది.6-3-2017న గల నోటీసులో స్వచ్ఛంద పదవీ విరమణ విషయమై మరియొక్కసారి పునరాలోచించి నిర్ణయము తీసుకోవలసినదిగా కోరగా, ది.10-3-2017వ తేదీ గల ఆమె లేఖలో శ్రీమతి ఎస్.నిర్మలాదేవి, హెచ్.ఎమ్ గారు తాను స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు కుటుంబ సభ్యులతో పునరాలోచన చేసి స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు నిర్ణయించుకున్న కారణముగా తనని స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగా కోరియున్నారు.

కనుక, శ్రీమతి ఎస్.నిర్మలాదేవి, హెచ్.ఎమ్ గారిని ది.31-5-2017న ఆమె యొక్క అభ్యర్థనను పరిగణనలోకి తీసుకొని, ఆమెను స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతిస్తూ వ్రాసిన ఆఫీసు సూచనను చదవటమైనది.
(Rc.K3-104033/2017)

16/16- ది డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, హైదరాబాదు వారి సర్క్యులరు నందు రాష్ట్రములోని అన్ని మునిసిపల్ కార్పోరేషన్లలో ప్రభుత్వం వారు జారీ చేసిన ఉత్తర్వుల నెం.G.O.No.279, dt.31-12-2015 ప్రకారం పారిశుధ్య పనులను క్రమబద్దీకరించి, సర్వే నిర్వహించి ఆ యొక్క సర్వే ప్రకారం ప్యాకేజీలుగా విభజించి పారిశుధ్య పనులను నిర్వహించుటకు సిటీ శానిటేషను టాస్కు ఫోర్సు (CSTF) ఏర్పాటు చేసుకొనవలసినదిగా డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు సర్క్యులరు నెం.2708/2015/M3, ది.15-5-2016 ద్వారా తెలియచేసినారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వముల సూచనల మేరకు రాష్ట్రములోని వివిధ మునిసిపాలిటీలు, కార్పోరేషన్ల యందు పారిశుధ్య పనుల మెరుగుదల కొరకు స్థానిక ప్రజలు, వార్డు కార్పోరేటర్లు ఇతర ప్రముఖులతో సిటీ శానిటేషను టాస్క్‌ఫోర్సు (CSTF) అను ఒక కమిటీని ఏర్పాటు చేసుకొని సదరు కమిటీలోని సభ్యుల సూచనలను పరిగణనలోనికి తీసుకొని ఎప్పటికప్పుడు నూతన పద్ధతులు మరియు డివిజన్ల యందు పారిశుధ్య పనులకు అవలంబించవలసిన సూచనలు, సలహాలు తీసుకొని ఒక ప్రణాళిక రూపొందించుకొనవలసియున్నది. ఆ ప్రణాళిక రూపకల్పన చేయుటకుగాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము తమ సూచనల యందు టాస్క్ ఫోర్సు కమిటీని ఏర్పాటు చేసుకొని పారిశుధ్య పనులు చేపట్టవలసియున్నది.

CSTF యొక్క బాధ్యతలు:

1. సిటీ శానిటేషను ప్లాన్, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ ప్రణాళిక తయారు చేయుట.
2. G.O.No.279 అమలుకు తగు సూచనలు, ప్రణాళికలు అందించవలెను.
3. శానిటేషను నిర్వహణ ఏజన్సీలకు నగర పౌరుల సూచనల మేరకు తగు సూచనలు అందించవలెను.
4. శానిటేషను నిర్వహణ ఏజన్సీలు అందించు ప్రణాళికలతో పౌరులతో సంప్రదింపుల అనంతరము అమోదము తెల్పుట.
5. ప్రసార మాధ్యమాలకు సంక్షిప్త సమాచారము అందించుట.
6. శాశ్వత ప్రాతిపదికన అమలు చేయవలసిన ప్రణాళికలు అందించవలెను.
7. ప్రతి 7 నెలలకు ఒకసారి సమావేశమై పురోగతిపై చర్చించాలి.

దీనిలో భాగముగా విజయవాడ నగరపాలక సంస్థ పరిధి నందు 15-20 మంది వివిధ రంగములలో అనుభవము కల వ్యక్తులను, అందు 1/3 వంతు మహిళలను సదరు CSTF కమిటీ నందు నియమించవలసియున్నది.

నేషనల్ అర్బన్ శానిటేషను పాలసీ 2008 ననుసరించి CSTF కమిటీ నందు క్రింది వారిని సభ్యులుగా నియమించవలసియున్నది.

| వరుస నెం. | పేరు | హోదా |
|---|---|---|
| 1 | గౌ. కోనేరు శ్రీధర్ | గౌ. మేయర్ (CSTF ఛైర్మన్) |
| 2 | శ్రీ గ. వీరపాండియన్ | కమీషనరు (CSTF కన్వీనర్) |
| 3 | డా. ఎమ్. గోపీ నాయక్ | CMOH, హెల్త్ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ |
| 4 | శ్రీ ఆర్. అంకయ్య | PWD ఇంజనీరు (మెంబరు, శానిటేషను స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ / CE) |
| 5 | డా. బాబు శ్రీనివాసన్ | AMOH-II, అసిస్టెంట్ డిప్యూటీ కమీషనర్, మెంబరు, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ |

| | | |
|---|---|---|
| 6 | శ్రీ ఆత్కూరి రవి కుమార్ | గౌ. కార్పోరేటరు, స్ట్రాటజీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్: One person |
| 7 | శ్రీ ఎస్.పి. సుబ్బారావు | శానిటరీ సూపర్‌వైజర్, SS-III, కో-ఆప్టెడ్ మెంబరు |
| 8 | 1. శ్రీ పి.మదుసూధనరావు<br>2. శ్రీ డి.ఆజాద్ | RWA నుండి ఇద్దరు -<br>ఎలక్ట్రిసిటీ కాలని<br>న్యూ పోస్టల్ కాలని |
| 9 | 1. శ్రీ ఎ. నాగ మల్లేశ్వరరావు<br>2. శ్రీ సి. రామచంద్రరావు | NGO అసోసియేషన్ |
| 10 | 1. శ్రీ వక్కలగడ్డ భాస్కర రావు (9866266196)<br>2.శ్రీ పెరుమాళ్ల వర ప్రసాద్ (9848162998) | మర్చంట్ అసోసియేషన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ |
| 11 | శ్రీ పాండు రంగారావు | సిద్ధార్ధ ఇంజనీరింగు కాలేజి (విద్యా సంస్థలు, ఇంజనీరింగ్ కాలేజీల నుండి) |
| 12 | శ్రీ ఎన్.రామ మోహన్ (8125673456) | పబ్లిక్ హెల్త్ వర్కర్స్ అసోసియేషన్ |
| 13 | శ్రీమతి మద్దాల రుక్మిణి, మైత్రీ యువజన సంఘం (9397826871) | మహిళల సమస్యపై స్పందించు NGO |
| 14 | 1. శ్రీ యేదుపాటి రామయ్య (28వ ఎలక్షన్ వార్డు)<br>2. శ్రీ చెన్నుపాటి గాంధీ (13వ ఎలక్షన్ వార్డు) | గౌ. కార్పోరేటర్లు |
| 15 | 6$^{th}$ టౌన్ S.H.O. (C.I) | స్థానిక పోలీస్ డిపార్టుమెంట్ |
| 16 | శ్రీమతి ధరణికోట విజయలక్ష్మి | లాయరు బార్ అసోసియేషన్ ప్రతినిధులు |

పై పట్టిక నందు తెలిపిన వివిధ రంగములలో అనుభవము గల వ్యక్తులచే కౌన్సిల్ వారి ముందస్తు అనుమతితో CSTF ను ఏర్పాటు చేయబడినది.

సదరు అంశమును గౌరవ మేయరు గారు ఇచ్చిన ముందస్తు అనుమతిని ర్యాటిఫై చేయుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.F2-101478/2016)

17/17- విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగంలో పారిశుద్ధ్య నిర్వహణ కొరకు 443 డ్వాక్రా / సి.ఎమ్.ఇ.వై గ్రూపులలో 2984 మంది వర్కర్లు కౌన్సిల్ తీర్మానము నెం.111/349, తేది: 23-9-2016 ప్రకారం విధులు నిర్వహించడం జరుగుతున్నది.

ప్రస్తుతం విజయవాడ నగరపాలక సంస్థ యందు 2984 మంది వర్కర్లు మాత్రమే విధులు నిర్వహించుచున్నారు. సదరు వర్కర్లు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య పనులు (రోడ్లు ఊడ్చుట, మురుగు కాలువలు శుభ్రము చేయుట, ప్రతి యింటి నుండి బుట్టల ద్వారా చెత్తను సేకరించుట, చెత్తను బిన్నులలో మరియు టిప్పర్లలోకి ఎత్తుట, డ్రయిన్ల నుండి సిల్టు తీయుట మొదలగు పనులు) చేయుటకుగాను వర్కర్లు గ్రూపులుగా ఏర్పడటమైనది. ప్రస్తుతం విజయవాడ నగరపాలక సంస్థ యందు పారిశుద్ధ్య పనులు 2984 మంది వర్కర్లు 443 గ్రూపులుగా ఏర్పడి కార్పోరేషన్ వారు పొందుపరచిన నియమ

నిబంధనలకు లోబడి ఒడంబడిక పత్రమును సమర్పించి పారిశుధ్య పనులు నిర్వహించడం జరుగుచున్నది.

సదరు గ్రూప్ యొక్క ఒప్పంద కాలపరిమితి (ది.1-9-2016 నుండి ది.31-3-2017 వరకు) కౌన్సిల్ వారి తీర్మానం నెం.111/349, తేది: 23-9-2016 ప్రకారం ది.31-03-2017 తో ముగిసినది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి ఉత్తర్వులు G.O.Ms.No.279, dt.31-12-2015 ప్రకారం అవుట్ సోర్సింగ్ వర్కు ప్రకారం రాష్ట్రం మొత్తం ఒకే పద్ధతిలో సర్వే నిర్వహించి, టెండర్ ప్రక్రియ నిర్వహించి, పారిశుధ్య పనుల నిర్వహణ ఏజెన్సీలకు అప్పగించవలసినదిగా ఉత్తర్వులు జారీచేసియున్నారు.

సదరు ఉత్తర్వుల ననుసరించి, కౌన్సిల్ వారి తీర్మానము నెం.536, 354, 407 & 505, తేది: 29-01-2016 ననుసరించి, పారిశుధ్య పనుల నిర్వహణను ఏజెన్సీలకు అప్పగించవలసియున్నది. విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన 59 శానిటరీ డివిజన్ల యందు నివాసము/నివాసేతరము మరియు వాణిజ్య సముదాయముల అసెస్మెంట్ సర్వే నిర్వహించు ప్రక్రియను మెస్సర్స్ విజన్ ఇండియా, గుడివాడ, కృష్ణా జిల్లా వారికి అప్పగించడమైనది. సదరు సర్వే పని పూర్తి అయిన తదుపరి G.O.Ms.No.279, dt.31-12-2015 అమలుకై గవర్నమెంటు వారి ఆమోదం నిమిత్తం ప్రిన్సిపాల్ సెక్రటరీ గారికి అడ్మినిస్ట్రేషన్ అనుమతి కొరకు Rc.F15-101478/16, dt.31-1-2017 న లేఖ పంపటమైనది. సదరు లేఖపై ప్రభుత్వం వారు ది.3-4-2017న అనుమతించటమైనది. అటులనే ఇంజనీర్-ఇన్-చీఫ్ వారి నుండి కూడా టెక్నికల్ శాంక్షన్ రావలసి ఉన్నది. CMEY/DWCUA గ్రూపుల ఒప్పంద కాలపరిమితి ది.31-3-2017తో ముగిసిన కారణముగా ఇంతకుముందు పని చేసిన గ్రూపుల వారిచే ఈ ఆర్థిక సంవత్సరం కూడా పని చేయించుకోవలసి ఉన్నది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ నందు శానిటేషన్ పనుల నిమిత్తం సదరు గ్రూపుల అవసరం ఉన్నందున పాత పద్ధతి ద్వారానే అనగా 443 గ్రూపుల వారిచే సృష్టి చేయబడు 2984 మంది డ్వాక్రా / సి.ఎమ్.ఇ.వై వర్కర్ల ద్వారా మరియొక 6 నెలల కాలము అనగా ది.1-4-2017 నుండి ది.30-9-2017 వరకు పారిశుధ్య పనులు కొనసాగించుటకును, అందులకు అగు వ్యయము షుమారు రూ.21 కోట్లను మంజూరు చేయవలసినదిగాను మరియు 2017-2018 ఆర్థిక సంవత్సరమునకు సాధారణ నిధులలో డ్వాక్రా / సి.ఎమ్.ఇ.వై వర్కర్ల వేతనం క్రింద రూ.42 కోట్లు ప్రొవిజన్ కూడా చూపబడినదనియు G.O.Ms.No.279, dt.31-12-2015 పై ప్రభుత్వం అనుమతించిన యెడల టెండర్లను పిలిచి ప్రస్తుతము డ్వాక్రా / సి.ఎమ్.ఇ.వై వాళ్ళచే నిర్వహించబడుచున్న పనిని తక్కువ బిడ్ కోట్ చేసిన టెండరుదారునితో వివిధ రకములైన శానిటేషన్ పనులను నిర్వహించబడునని తెల్పుచూ, ప్రస్తుతం మాత్రము 443 గ్రూపుల వారిచే సృష్టి చేయబడే 2984 మంది డ్వాక్రా / సి.ఎమ్.ఇ.వై గ్రూపులలోని వర్కర్ల ద్వారానే వివిధ రకములైన శానిటేషన్ పనులను నిర్వహించుటకు రూ.21 కోట్ల మొత్తమును వేతనములుగా చెల్లించుటకు కోరుచున్న ఆఫీసు వారి సూచనను చదవటమైనది.
(Rc.F15-113014/2015)

18/18 - 20వ డివిజన్ కార్ల్‌మార్క్స్ రోడ్డు నందు గల ముస్లిమ్ శ్మశాన వాటిక అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం వారు రూ.133.31 లక్షలు G.O.Rt.No.103, మైనారిటీస్ వెల్ఫేర్ (IDM) డిపార్టుమెంటు, తేది: 2-7-2016 నందు పై తెలిపిన శ్మశానవాటిక అభివృద్ధి పనుల నిమిత్తము రూ.133.31 లక్షలకు అడ్మినిస్ట్రేషన్ అనుమతులు ఇచ్చినారని గౌ.కలెక్టర్, కృష్ణాజిల్లా వారు వారి లెటర్ నెం.Rc.B17/2016, dt.14-10-2016 నందు తెలియజేసినారు. మరియు సంబంధిత ముస్లిమ్ శ్మశాన వాటిక అభివృద్ధి నిమిత్తం 50%

అనగా రూ.66,65,500/-లు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, APSWB, హైదరాబాద్ వారు విడుదల చేసినారని తెలియజేసినారు మరియు సదరు అభివృద్ధి పనులకు సత్వరమే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించవలసినదిగా కమీషనర్, విజయవాడ నగరపాలక సంస్థ వారిని కోరినారు.

కావున, ముస్లిమ్ శ్మశాన వాటిక అభివృద్ధి పనులకు M/s. NCPE Infra Structure Pvt. Ltd., వారిచే అభివృద్ధి పనులకు అనగా, ప్రవేశ ద్వార గోపురములు, ప్రార్ధనా మందిరము, పార్కింగ్ ఏరియా, పాత్‌వేలు, గ్రీనరీ, మంచినీటి సదుపాయము, మరుగుదొడ్లు, ప్రహరీగోడ మొదలుగునవి చేపట్టుటకు అంచనాలు రూ.133.31 లక్షలకు తయారు చేయబడి టెండర్లు పిలుచుటకు, ఆలస్యమును నివారించుటకు ర్యాటిఫికేషన్ పద్ధతిపై టెండర్లు పిలువడమైనది. కావున, సదరు విషయములను కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.E11-147936/2016)

19/19- గౌరవనీయులు శ్రీ జలీల్ ఖాన్, పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యులు, 34వ డివిజన్‌లోని కొండ ప్రాంతములోని పితాని అప్పలస్వామి వీధి, యాదవపురం వారి వీధి వరకు CC రోడ్డు వేయవలసినదిగా కోరియున్నారు. మరియు ఉన్నతాధికారులు పితాని అప్పలస్వామి వీధి, యాదవపురం వారి వీధి వరకు CC రోడ్డు వేయవలసినదిగా ఆదేశించినారు.

కావున, ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు 34వ డివిజన్‌లోని కొండ ప్రాంతములోని పితాని అప్పలస్వామి వీధి, యాదవపురం వారి వీధి వరకు CC రోడ్డు వేయుటకుగాను 2016-17 SSR మరియు లోకల్ మార్కెట్ రేట్ల ప్రకారం రూ.1,11,22,000/- లకు అంచనాలు తయారు చేయటమైనది.

సదరు ఖర్చును పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యుల నిధుల నుండి రూ.100.00 లక్షలు మరియు మిగిలిన మొత్తమును అనగా రూ.11.22 లక్షలను విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు పెట్టుటకుగాను టెండర్లు పిలుచుటకు, ఆలస్యమును నివారించుటకు గౌ. మేయరు గారి ముందస్తు అనుమతికి లోబడి ఆఫీసు వారు తీసుకొన్న చర్యను ర్యాటిఫై చేయుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.E6-108029/2017)

20/20 - విజయవాడ నగరపాలక సంస్థ ఆఫీసు ప్రక్కన గల హోల్‌సేల్ వెజిటబుల్ మరియు పూల మార్కెట్‌ను తరలించుటకుగాను అజిత్‌సింగ్‌నగర్ ఎక్సెల్ ప్లాంటు వద్ద 4.00 ఎకరముల స్థలమును అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ వారికి కేటాయించిన తీర్మానము నెం.20/256, తేది: 23-9-2016ను చదవడమైనది.

అందుపై కౌన్సిల్ తీర్మానమును ఈ ఆఫీసు వారి లేఖ Rc.G1-138388/2016, dt.8-11-2016 నందు ప్రభుత్వం వారికి పంపుచూ సదరు స్థలమును అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వారికి కేటాయించుటకు అనుమతి కోరడమైనది.

అందుపై ప్రభుత్వం వారు సదరు 4 ఎకరముల స్థలమును అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వారికి అప్పగించుటకుగాను అనుమతినిచ్చిన G.O.Ms.No.48, dt.1-2-2017ను చదువుచూ రికార్డు చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.G1-138388/2016)

**శ్రీమతి కోటిబోయిన దుర్గాభవాని, 51వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

21/21- BRTS రోడ్డు నందు చైతన్య స్కూల్ సెంట్ జాన్స్ స్కూల్సు కలవు. వాటి నందు చదువుకునే పిల్లలు రోజూ పొద్దున, సాయంత్రం స్కూలుకు వచ్చి పోయేటప్పుడు యాక్సిడెంట్లు జరుగుచున్నవి. కావున, బారికేడ్స్ వేసి BRTS రోడ్ల వైపు నడక దారులు లేకుండా

వేయవలసినదిగా కోరుచూ, అలాగే అన్ని హైవేల పైన వున్న స్కూల్సుకు కూడా రోడ్డు ఎంట్రీ లేకుండా చూడవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ముప్పా వెంకటేశ్వరరావు, 42వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

22/22- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని D&O ట్రేడ్ లైసెన్సులు కొత్తగా తీసుకునే వారి నుండి మార్చి నుండి మార్చి వరకు కట్టించుకొనుచున్నారు. కొంత మంది నెల, రెండు నెలల ముందు లైసెన్సు అప్లై చేసిన వారికి కూడా సంవత్సరం మొత్తమునకు కట్టించుకొనుచున్నారు. కావున, వారికి అది భారంగా ఉంటున్నది. ఇది పెద్ద ఎమౌంటు కట్టే వారికి ఇబ్బందిగా వున్నది. కావున, వారికి అన్ని నెలలకు మాత్రమే తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

23/23- విజయవాడ నగరము నందు ట్రాఫిక్ విపరీతముగా పెరిగిపోయి టూ టౌన్ నుండి ఒన్ టౌన్ వెళ్ళుటకు రెండు గంటలు పట్టుచున్నది. కావున, విజయవాడ రైల్వే స్టేడియమ్ దగ్గర నుండి పంజా సెంటర్ వైపునకు ఒక ఫ్లై-ఓవరు నిర్మించిన యెడల ట్రాఫిక్ రద్దీ తగ్గిపోవును. కావున, దాని సాధ్యాసాధ్యాలను కనుగొని రాష్ట్ర ప్రభుత్వమునకు పంపించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

24/24- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న అన్ని కాలువ గట్టులను ఎటువంటి కట్టడములు కట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన G.O.Ms.No.101/2006 ను పక్కాగా అమలు చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

25/25- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని ఖాళీ స్థలములకు వేయు పన్ను ప్రజలకు చాలా భారంగా ఉన్నది. దానివలన అన్ని రకాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కావున, ఇప్పుడు ఉన్న 0.5% ను 0.2% కు తగ్గించవలసినదిగా ప్రతిపాదించి రాష్ట్ర ప్రభుత్వమునకు పంపవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ కాకు మల్లిఖార్జున యాదవ్, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

26/26- 44వ డివిజన్‌లోని గులాబీతోట కాలువకట్ట భాగంలో హ్యాపీ స్ట్రీట్‌గా మరియు సుందరమైన వివిధ రకాల పూల మొక్కలతో చక్కటి గార్డెన్ ఏర్పాటుచేసి నక్షత్ర పార్కు (నక్షత్ర వనము) సుగంధ ద్రవ్యాల మొక్కలు, గులాబీ మొక్కలతో సుందరంగా తయారు చేయుటకు చాలా కాలంగా కమీషనరు గారు నిర్ణయించి యున్నారు. వివిధ కారణాల చేత కాలయాపన జరుగుచున్నది. సత్వరమే ఈ కాలువ కట్ట ప్రాంతం 1.5 కి.మీ. సుందరీకరించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

27/27- కవులు, కళాకారులకు, కళలకు నిలయమైన మన విజయవాడ నగరంలో ఉన్న ఒకే ఒక్క ఆడిటోరియమ్ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం. కళలు, క్రీడలు ఆదాయ వనరులుగా గాక ప్రజల విజ్ఞాన, వినోదం కొరకు మనం కొంత ప్రోత్సాహాన్ని ఇవ్వవలసిన బాధ్యత మన కార్పోరేషన్ మీద ఉన్నదని భావించి అందరికీ సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలకు అనువుగా రూ.15,000/-లుగా నిర్ణయించిన యెడల కళా సంస్థలు అన్నీ కూడా హర్షాన్ని వ్యక్తం చేయుటయే గాక తరుగుతున్న మన కళలను ప్రోత్సహించినట్లుగా ఉంటుంది. కనుక, ఆడిటోరియమ్ అద్దెను రూ.15,000/- లుగా నిర్ణయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ కావటి దామోదర రావు, 15వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

28/28- ది.15-3-2017వ తేదీన మేయరు గారి ఆధ్వర్యములో జరిగినటువంటి UCD డిపార్టుమెంటు మీటింగు రీతిగానే శానిటేషన్‌పై కూడా మేయరు గారి ఆధ్వర్యములో CMOH గారు, AMOH గారు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు మరియు శానిటేషన్ మేస్త్రీలతో కలిపి ప్రతి రెండు నెలలకొకసారి మీటింగును ఏర్పాటు చేయవలసినదిగాను, UCD సెక్షన్‌పై కూడా ప్రతి రెండు నెలలకొకసారి మీటింగును ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోండా ఉమామహేశ్వర రావు, విజయవాడ సెంట్రల్ నియోజక వర్గ శాసన సభ్యులు గారి ప్రతిపాదన:**

29/29- భారత్ వికాస్ పరిషత్ (జాతీయ సంస్కృతి స్వచ్ఛంద సేవా సమితి) వారు గత 10 సంవత్సరములుగా స్థానిక 58వ డివిజన్ ఉడా కాలనీ నందు వారికి గల భవన సముదాయములో వారి కార్యాలయము ఏర్పాటుచేసి అనేక సేవా కార్యక్రమాలను చేయుచున్నారు. సదరు కార్యాలయములో కుట్టు శిక్షణా కేంద్రం ఏర్పాటుచేసి మహిళలకు శిక్షణ ఇవ్వడమే కాకుండా శిక్షణ పొందిన వారికి ఉచితముగా కుట్టు మిషన్‌లు పంపిణీ చేస్తున్నారు. ఇంతేకాకుండా పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ, వృద్ధులకు, వితంతువులకు ఉచిత భోజన సదుపాయం కల్పించుట, బట్టల పంపిణీ వంటి అనేక సేవా కార్యక్రమాలను ప్రతి నిత్యం చేయుచూ ఎంతోమంది మహిళలకు జీవనోపాధి కల్పించుచున్నారు.

కావున, భారత్ వికాస్ పరిషత్ వారు చేస్తున్న నిర్విరామమైన సేవలకు గుర్తింపుగా 58వ డివిజన్ ఉడా కాలనీ చివరన గల "C" కాలనీ వీధినకు "భారత్ వికాస్ పరిషత్" వీధిగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

30/30- 28వ డివిజన్ పరిధిలోని పాత హౌసింగ్ బోర్డు కాలనీ నందు గత 40 సం.ల క్రితం నిర్మించినటువంటి నివాస గృహాలు పాతబడి నివాసయోగ్యంగా లేవు. కావున, ప్రతి బిల్డింగును పరీక్షించి నివాసానికి పనికిరాని గృహాలను ఖాళీ చేయించాలని మరియు ఆక్రమణలకు గురిఅవుచున్న కామన్ స్థలాలలోను ఎటువంటి కట్టడాలను నిర్మించకుండా కట్టడి చేయాలని ప్రతిపాదించుచున్నాను.

31/31- 28వ డివిజన్ హౌసింగ్ బోర్డు కాలనీ నందు హోల్‌సేల్ మార్కెట్ మెయిన్ రోడ్డునకు లింకు రోడ్డునకు ర్యాంపులు నిర్మించాలని ప్రతిపాదించుచున్నాను.

32/32- 28వ డివిజన్‌లో మన కార్పోరేషన్ నిధులలో నిర్మించిన పార్కునకు స్థానికుల సహకారంతో మరియు మైనారిటీల కోరిక మేరకు "ఎ.పి.జె.అబ్దుల్ కలామ్" గారి పేరు పెట్టాలని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ కావటి దామోదర రావు, 15వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

33/33- విజయవాడ నగరంలోని అన్ని వీధులకు తెలుగు మరియు ఇంగ్లీషు భాషలలో వీధి పేర్లను తెలియజేసే విధంగా వీధి సూచికలను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ షేక్ ఆసిఫ్, 40వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

34/34- 40వ డివిజన్ నందు గల బి.ఆర్.పి. రోడ్డులో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద గల బస్ స్టాప్‌ను మరియు గణపతి రావు రోడ్డులోని కస్తూరి సీతారామయ్య స్కూల్‌కు దగ్గరలో ఎదురుగా బస్ స్టాపులు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

35/35- విజయవాడ నగర పరిధిలో 59 డివిజన్‌లనందు గల పెండింగ్‌లో ఉన్నటువంటి పెన్షన్‌లు చాలా కాలము నుండి పెండింగ్ వున్నవి. కావున, త్వరితగతిన పెన్షన్‌లను రిలీజ్ చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

36/36- 40వ డివిజన్ పరిధిలో గల వించిపేట మహ్మదాలీపురం మున్సిపల్ స్కూలును పై భాగములో ఖాళీగా వున్నటువంటి రెండు గదులను కమ్యూనిటీ హాలు లేనందున, డ్వాక్వా సంఘముల మీటింగ్ కొరకు మరియు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరిగే శిక్షణా తరగతుల నిర్వహణ కొరకు, పెన్షన్‌లు ఇచ్చుటకు కేటాయించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

37/37- విజయవాడ నగర పరిధిలో డ్వాక్వా మహిళలకు సంబంధించిన ఋణములు సకాలములో చెల్లించిన వారికి వెంటనే ఋణములు మంజూరు అగునట్లు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి కె.దుర్గా భవాని, 51వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

38/38- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని కొత్త కట్టడములకు, అపార్టుమెంట్‌లకు ఇంకుడు గుంతలుతీసి మరలా కొన్నేళ్ళకు పూడ్చివేయుచున్నారు. కావున, తగిన చర్యలు తీసుకొని అన్ని కట్టడములకు ఇంకుడు గుంతలు ఉంచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

39/39- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని పురాతన కట్టడములు అయిన ఇళ్ళు, కాంప్లెక్సులు చాలా వున్నవి. అవి చాలా వరకు పడిపోయే ప్రమాదము వున్నది. కావున, ఒక కమిటీవేసి వాటిని తొలగించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి చోడిశెట్టి సుజాత, 17వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

40/40- 17వ డివిజన్‌లో పెన్షన్స్ కొరకు వృద్ధులు, వికలాంగులు బ్యాంకుల చుట్టూ తిరగలేక బ్యాంక్‌కి వెళ్తే సరైన సమాధానం చెప్పకపోవడం వలన తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతున్నారు. వారికి 2, 3 బ్యాంకులలో ఎక్కౌంట్స్ వున్నందువలన ఆధార్ నెంబర్ కొట్టగానే ఏ బ్యాంక్ ముందుగా వస్తే, ఆ బ్యాంక్‌లో పెన్షన్ ఎమౌంట్ జమ చేస్తున్నారు. ఏ బ్యాంక్‌లో పెన్షన్ వచ్చిందో తెలుసుకొనలేక తీవ్ర యిబ్బందులకు గురియగుచున్నారు. ఈ సమస్య సం.ము నుండి జరుగుచున్నది. అనేకసార్లు బ్యాంక్ కరస్పాండెంట్‌ని నియమించమని యు.సి.డి డిపార్టుమెంట్‌ని కోరినా, యింత వరకు బ్యాంక్ కరస్పాండెంట్‌ని నియమించలేదు. తక్షణమే 17వ డివిజన్‌లో బ్యాంక్ కరస్పాండెంట్‌ని నియమించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి అవుతు శ్రీశైలజ, 59వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

41/41- 59వ డివిజన్‌లోని ప్రజాశక్తి నగర్‌లోని కొబ్బరి పీచు రోడ్డును సి.సి. రోడ్డుగా ఏర్పాటు చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

42/42- 59వ డివిజన్‌లోని కుందావారి కండ్రిక గ్రామమును 25 సం.ముల క్రితం కార్పోరేషన్‌లో విలీనం చేసియున్నారు. ఆ గ్రామంలో అందరూ కూడా రైతు వారి కుటుంబాల వారు. వారు ఇళ్ళు నిర్మించదలచి ప్లాన్‌కు అప్లైచేస్తే బెటర్‌మెంట్ చార్జీలు వలన ఇల్లు నిర్మించుట కుదరడం లేదు. కావున, ఆ గ్రామాన్ని గ్రామ కంఠముగా భావించి బెటర్‌మెంట్ చార్జీల నుంచి మినహాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ గోగుల వెంకట రమణారావు, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:**

43/43- నగరపాలక సంస్థ వారి కళ్యాణ మండపములు, షాపింగ్ కాంప్లెక్స్‌లలో వ్యాపారము చేయు వారు అందరూ తప్పనిసరిగా D&O Trade License కట్టవలయును. అలా కట్టిన వార్కి మాత్రమే రెన్యూవల్ చేయవలయునని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

44/44- విజయవాడ నగరం లోతట్టు ప్రాంతాల రోడ్లు, రాబోవు వర్షా కాలం వర్షాలకి జలమయమునకు గురికాకుండా నివారించుటకు ముందస్తు జాగ్రత్తగా తక్షణమే నగరంలోని అవుట్‌ఫాల్ డ్రెన్స్ మరియు చిన్న, పెద్ద డ్రెన్స్‌లో నిల్వవున్న మురుగు సిల్టు మొత్తమును వెంటనే తొలగించు పనులు ప్రస్తుత వేసవి కాలం మే, జూన్ మాసాలలో చేపట్టి పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

45/45- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన వివిధ పాఠశాలల్లో వున్న తరగతి గదులు మరియు మరుగుదొడ్లకు తగిన రిపేర్లు చేపట్టి, రాబోవు జూన్ మాసం పాఠశాలల్లో విద్యా సంవత్సరం ఆరంభమునకు ముందుగా పూర్తి చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
అందరు వార్డు మెంబర్లకు, కో-ఆప్షన్ సభ్యులకు మరియు
ఎక్స్-అఫిషియో మెంబర్లకు,
మేయరు గారికి,
డిప్యూటీ మేయరు గారికి,

నకలు:- అందరు సూపరింటెండెంటులకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్) గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనర్ గారి టేబుల్‌నకు,
,, నోటీసు బోర్డునకు.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు**

***

**శ్రీమతి షేక్ బీజాన్‌బి, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

46/46- వించిపేట, ఫోర్‌మెన్ బంగ్లా కొండ ప్రాంతం, మసీదు వీధి, దుర్గ గుడి వీధి, యూసఫ్ ఖాన్ వీధులలో రిటైనింగ్ వాల్స్ లేక అత్యంత ప్రమాదకరంగా వుంది. కావున, ఆయా ప్రాంతాలలో రిటైనింగ్ వాల్స్ నిర్మాణము చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి దేవినేని అపర్ణ, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

47/47- గుణదల విద్యుత్ సౌధ వద్ద గల వి.యం.సి. స్కూలు ప్రస్తుతం 20 మంది పిల్లలతో, ఇద్దరు టీచర్లతో నడుస్తున్నది. స్కూలు బిల్డింగ్ అధ్వాన్నముగా వున్నది. పై కప్పు రేకులన్నీ కూడా పగిలిపోయి, గోడలు నెర్రెలిచ్చిపోయి వున్నందున, ఈ స్కూలును కామినేని నగర్‌కు మార్చవలసినదిగా కోరుచున్నాను. కామినేని నగర్‌లో దాదాపు వంద మందికి పైగా పిల్లలు దూర ప్రాంతాలకువెళ్ళి చదువుకుంటున్నారు. ఆ చుట్టు ప్రక్కల స్కూలు లేనందువల్ల ఈ స్కూలును అక్కడకు మార్చవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి గుర్రం కనకదుర్గ, 30వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

48/48- వి.యం. రంగా స్కూల్ ప్రక్కన వున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 32వ డివిజన్‌లోకి మార్చినారు. కావున, ఆ బిల్డింగ్‌ని కమ్యూనిటీ హాల్‌గా మార్పు చేయవలసినదిగా ప్రతిపాదన.

49/49- కె.ఎల్. రావు పార్కు రోడ్డులోని సిండికేట్ బ్యాంక్ కాలనీ కామన్ సైట్‌ను చిల్డ్రన్స్ పార్కుగా అభివృద్ధి చేయుట జరుగుచున్నది. దానిలో "మన టాయిలెట్" ఏర్పాటు చేయవలసినదిగా మరియు ఆ పార్కును "గుర్రం రుక్మిణమ్మ పిల్లల పార్కు"గా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదన.

50/50- రామరాజ్యనగర్‌లోని UGD డ్రైన్ నిర్మాణం నిమిత్తం నక్కా చిన్నమ్మ అను వారి ఇల్లు గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్ తొలగించినారు. వారికి జక్కంపూడి కాలనీలో ఒక ఇల్లు మరియు రూ.3,80,000/-లను నష్ట పరిహారంగా కేటాయించినారు. కానీ ఈ రోజు వరకు నష్ట పరిహారం అందజేయలేదు. కావున, వారికి వెంటనే నష్ట పరిహారం మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

51/51- రామరాజ్య నగర్‌లోని U.G.D. డ్రైన్ నిర్మాణ నిమిత్తం సి.హెచ్. వెంకట నరసమ్మ ఇంటి నిర్మాణాన్ని తొలగించినారు. ఆ ఇల్లు డోర్‌లాక్‌చేసి వుండుట చేత, ఇంటి స్లిప్ ఇంత వరకు ఇవ్వలేదు. వెంటనే J.N.N.U.R.M. కాలనీలో కేటాయించినా ఇంటి స్లిప్‌ని వెంటనే ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

52/52- కె.ఎల్. రావు పార్కు స్విమ్మింగ్ పూల్ వెనుక గల రోడ్డును గతంలో గోడ నిర్మించి మూసివేసినారు. అంబేద్కర్ నగర్, రాజీవ్‌శర్మ నగర్ ప్రజలకు ఆ రోడ్డు మూసివేయుట వలన తీవ్ర ఇబ్బంది కలుగుచున్నది. వెంటనే ఆ గోడని తొలగించి, రోడ్డును ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

53/53- కె.ఎల్. రావు నగర్ నుండి బుడమేరులో కలవటానికి అవుట్ ఫాల్ డ్రైన్ నిర్మించారు. డ్రైన్ వెంబడి 15 అడుగుల రోడ్డు సిల్ట్ తీయుటకు మరియు 15 అడుగుల రోడ్డుని నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బుగత ఉమామహేశ్వరి, 56వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

54/54- వాంబే కాలనీలో G బ్లాక్ నుంచి E బ్లాక్ వరకు క్రాస్ బిట్స్ రైల్వే ట్రాక్ వైపు మరియు మెయిన్ రోడ్డు వైపు మొత్తం వున్న క్రాస్ బిట్స్‌కు ఎవరి స్థలం ప్రక్కన స్థలం వున్నచో వారే తీసుకొనే విధంగా గవర్నమెంట్ రేటు నిర్ణయించి వారికి ఇప్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :**

55/55- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలో వివిధ విభాగాలలో పనిచేయుచున్న ఫుల్ టైమ్ కంటింజెంట్ కార్మికులు మరియు పార్టు టైమ్ కంటింజెంట్ కార్మికుల వేతనాలు సవరిస్తూ G.O.Ms.No.193 ఫైనాన్స్ (HR-III) డిపార్టుమెంట్ తేది: 07-10-2016న ఉత్తర్వులు జారీ చేసినది. ఈ జి.ఓ. ని వెంటనే అమలు జరపాలని ఆదేశిస్తూ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంట్ వారి ఉత్తర్వులు ఎండార్సుమెంట్ Roc.No.10826/2016/M2-1, dt.25-11-2016 ప్రకారం కోరియున్నారు.

విజయవాడ నగరపాలక సంస్థ వివిధ పాఠశాలలు, రీడింగ్ రూమ్ కేర్ టేకర్స్‌గా వివిధ విభాగాలలో సుమారు 43 మంది ఫుల్ టైమ్ కంటింజెంట్ కార్మికులుగాను మరియు సుమారు 60 మంది పార్టు టైమ్ కంటింజెంట్ కార్మికులుగా గత 15 సంవత్సరముల నుండి అతి తక్కువ వేతనాలు పొందుతూ పనిచేయుచున్నారు. కావున, పై తెల్పిన జి.ఓ. ఉత్తర్వులు వెంటనే కౌన్సిల్ నందు రికార్డుచేసి నగరపాలక సంస్థ ద్వారా ఆయా కార్మికుల వేతనాలు సవరించి అమలు జరుపుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

సదరు జి.ఓ. మరియు డి.యం.ఏ. గారి ఉత్తర్వుల కాపీలు యిందుతో జతపర్చడమైనది.

56/56- విజయవాడ నగరం అనేక డివిజన్లలో డంపర్ బిన్స్ వద్ద చెత్త నిల్వలు ఎక్కువగా ఉంటున్నవి. వెహికల్ డిపోలో వాహనాలు మరియు డ్రైవర్ల కొరత వలన చెత్త నిల్వలు పేరుకుపోతున్నవని అధికారులు సమాధానం యిచ్చుచున్నారు. దీనివలన డంపర్ బిన్స్ వద్ద దుర్గంధం, దుర్వాసన, ఈగలు, దోమలు పెరిగి అంటు వ్యాధులకు గురికావల్సి వస్తుంది.

కావున, చెత్త డంపర్ బిన్స్ ప్రతి రోజు తరలించుటకు వెంటనే తగిన ఏర్పాట్లు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ గుండారపు హరిబాబు, 26వ వార్డు మెంబరు మరియు టి.డి.పి. ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:**

57/57- 11వ డివిజన్ తోటవారి వీధిలో మన MP గారి నిధులతో క్రొత్తగా నిర్మిస్తున్న కళ్యాణమండపం (కమ్యూనిటీ హాలు) నకు స్థానికుల సహకారంతో స్వర్గీయ శ్రీ వీరంకి డాంగేకుమార్ (మాజీ కార్పోరేటర్) గారి పేరు పెట్టవలసినదిగా కోరుతున్నాను. వీరు 1995 నుండి మూడు పర్యాయములు కార్పోరేటర్‌గా గెలుపొంది స్థానిక డివిజన్ ప్రజలకు ఎనలేని సేవలు చేసి ఉన్నారు.

కావున, MP గారి నిధులతో నూతనముగా నిర్మిస్తున్న కళ్యాణ మండపం (కమ్యూనిటీ హాలు) నకు స్వర్గీయ శ్రీ వీరంకి డాంగేకుమార్ గారి పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

58/58- స్వర్గపురిలో క్రిమిటోరియం వున్నది. ఇక్కడ పేరా బత్తుల రవి అను అతను 2007 నుండి కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేయుచూ మరణ రికార్డు కంప్యూటరీకరణ చేయుచున్నారు. ఇతను అంగవికలాంగుడు మరియు నిరుద్యోగి. B.Com., డిగ్రీ చదివి కంప్యూటర్ కోర్సులో ఉత్తీర్ణత సాధించి వున్నారు. ఇప్పటి వరకు స్వర్గపురి అభివృద్ధి కమిటీ దాత ఇతనికి వేతనము చెల్లించుట జరుగుచున్నది. కమిటీ అధ్యక్షులు మరియు దాత చనిపోవడం వలన వేతనము చెల్లించబడుట లేదు.

ప్రస్తుతం 74 లక్షలతో క్రిమిటోరియం అభివృద్ధి జరుగుచున్నది. కావున, కంప్యూటర్ ఆపరేటర్‌కు సంబంధించిన వేతనం నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ పల్లెం రవికుమార్, 22వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

59/59- 22వ డివిజన్‌లో కమ్యూనిటీ హాల్ లేక స్థానిక ప్రజలు మరియు వృద్ధులు చాలా ఇబ్బందులుపడుతున్నారు. ఇంతకు ముందు కూడా ప్రతిపాదన పెట్టియున్నాను. అప్పుడు డివిజన్ యందు స్థలాన్ని చూడమన్నారు. కావున, "సబ్-వే" కు ఆనుకొనివున్న 108 స్థలముయందు కమ్యూనిటీ హాలు నిర్మించి డివిజన్ ప్రజలకు మేలు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ నెలిబండ్ల బాలస్వామి, 21వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

60/60- 21వ డివిజన్ కమర్షియల్ వార్డు. ఈ డివిజనులో చాలా వీధులు ఉన్నాయి. వీధి పేర్లు తెలిపే బోర్డులు లేవు. ఈ ప్రాంతంలో హాస్పటల్స్ ఉండుట వలన పేషంట్లు, వ్యాపారస్తులు, పాదచారులు, డివిజనులోకి వచ్చేవారు ఇబ్బందులు పడుచున్నారు. కావున, 21వ డివిజనులో వీధి పేర్లు తెలిపే విధంగా వీధి మొదలులో "నేమ్ బోర్డులు (యారో మార్కుతో)" ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను. "డిజిటల్ నేమ్ బోర్డులు (యారో మార్కుతో)" అయితే ఇంకా బాగుంటుంది.

**శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు మరియు వై.యస్.ఆర్.సి.పి., ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

61/61- నగర పరిధిలోని జక్కంపూడి మరియు నగరు శివారుల్లో ప్రబలుచున్న మలేరియాకు నివారణ చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

62/62- నగర పరిధిలో 59 డివిజన్లలో ఇటీవల స్ట్రామ్ వాటర్ డ్రైయిన్స్‌కు సంబంధించి P.H A.E లు 4 రోజులుగా కార్పోరేటర్లను సంప్రదించి వెరిఫికేషన్ చేయుచున్నారు. అయితే రానున్న వర్షాకాలం దృష్టిలో వుంచుకొని యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించి నాణ్యతా లోపం లేకుండా పనులు పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

63/63- P.H.C లు Appollo కు అప్పగించిన తరువాత వార్డులలో గ్రౌండు వర్కు జరగడంలేదు. ఏ సమాచారమూ కార్పోరేటర్స్‌కి అందించుటలేదు. ప్రజల సౌకర్యార్థం Ground Work విషయంలో మరియు Protocol పాటించే విషయంలో సరియైన చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం వారిని కోరవలసినదిగా తెలియజేస్తూ ప్రతిపాదించడమైనది.

64/64- విజయవాడ నగరమునకు సంబంధించి సైంటిఫిక్ డంపింగ్ యార్డు విషయంలో సత్వరమే చర్యలు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

65/65- విజయవాడ నగర పరిధిలోని చెత్తను తరలించుటకు కావలసిన వెహికల్స్‌ను సమకూర్చుటలో చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

66/66- నగర పరిధిలో SC, ST, BC మైనారిటీలకు సంబంధించిన సబ్సిడీ లోన్లను 2016-17 సం.నకు సంబంధించి త్వరగా ప్రజలకు అందజేయు దిశగా చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

67/67- పాత రాజరాజేశ్వరీపేట మహంకాళికమ్మ గుడి వెనుక వైపు అవుట్ ఫాల్ డ్రైన్ వున్నది. రాబోయేది వర్షా కాలం కాబట్టి వర్షాలకు జలమయమునకు గురి కాకుండా నివారించుటకు ముందస్తు జాగ్రత్తలు తక్షణమే అవుట్ ఫాల్ డ్రైన్‌లో నిల్వవున్న మురుగు సిల్టును వెంటనే తొలగించుటకు తగు చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను మరియు శానిటేషన్ అధికారుల్ని కోరుతూ ప్రతిపాదన.

68/68- పాత రాజరాజేశ్వరీపేట నుండి ఎర్రకట్టపైన వన్ టౌన్ వెళ్ళాలన్నా, చిట్టినగర్, నైరంగం, కాళేశ్వర రావు మార్కెట్ వెళ్ళాలన్నా మరియు టూ టౌన్ బీసెంట్ రోడ్డు, బందర్ రోడ్డు వెళ్ళాలన్నా విజయవాడ నగరము నందు ట్రాఫిక్ విపరీతముగా పెరిగిపోయినది. వన్ టౌన్ నుండి టూ టౌన్ వెళ్ళుటకు గంటలు, గంటలు పట్టుచున్నది. కావున, విజయవాడ ఎర్రకట్టకు 4 లైన్‌ల రోడ్డును నిర్మిస్తే ట్రాఫిక్ రద్దీ తగ్గిపోతుంది. పశ్చిమ నియోజకవర్గములో అత్యంత ఎక్కువగా కొన్ని వేల మంది నివసిస్తున్నారు. కాబట్టి, దాని సాధ్యా సాధ్యాలను కనుగొని రాష్ట్ర ప్రభుత్వమునకు పంపించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

69/69- కీ.శే. ధనేకుల నాగేశ్వర రావు గారు 1994వ సం.లో వారి సొంత నిధులతో ప్రజల సహకారంతో ర్యాంపును వెడల్పుచేసి, మట్టి రోడ్డును నిర్మించినారు. యిందువలన ఎంతో మంది ప్రజలు, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు కూడా అన్ని అవసరాలకి రైల్వే ట్రాక్ దాటి వెళ్ళవలసిన పరిస్థితి తప్పింది. యిందువలన ఆ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు జరిగినందున, పాత రాజరాజేశ్వరీపేటలోని డోర్ నెం.19-12-1 నుంచి 19-13/7-59ఎ వరకు గల మెయిన్ రోడ్డునకు కీ.శే. ధనేకుల నాగేశ్వర రావు గారి వీధిగా పేరు పెట్టాలని ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు మరియు వై.యస్.ఆర్.సి.పి. ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:</u>**

70/70- 48వ డివిజన్ పరిధిలో దాల్‌మిల్ ఏరియా ఔట్ ఫాల్ డ్రైన్ వద్ద గల ఇళ్ళు PMAY క్రింద సర్వే చేయబడినవి. వీలైనంత త్వరగా ప్రజల అవసరార్థం పనులు ప్రారంభించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి దేవినేని అపర్ణ, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

71/71- ప్రముఖ సీనియర్ నాయకులు, దివంగత నేత శ్రీ దేవినేని రాజశేఖర్ (నెహ్రూ) గారి విగ్రహం పడవల రేవు సెంటరు, BRTS రోడ్డు ఏలూరు రోడ్డు కలిసే సెంటర్ నందు ప్రతిష్ఠించవలసినదిగా కోరుచున్నాము. వీరు 5 సార్లు MLA గా గెలిచి నియోజక వర్గ అభివృద్ధికి చాలా కృషిచేశారు. ప్రజా నేతగా, శాసన సభ్యునిగా, మంత్రివర్యులుగా, ప్రజల శ్రేయోభిలాషిగా చిరస్మరణీయంగా విజయవాడ ప్రజలకు సేవలు చేసియున్నారు. కావున, వీరి విగ్రహం ప్రతిష్ఠించవలసినదిగా ప్రతిపాదన చేస్తున్నాను.

**శ్రీ గుండారపు హరిబాబు, 26వ వార్డు మెంబరు మరియు టి.డి.పి. ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:**

72/72- గుణదలలోని పడవల రేవు 3 రోడ్ల జంక్షన్ మధ్యలో మన మాజీ మంత్రివర్యులు, 40 సంవత్సరముల రాజకీయ చరిత్ర కలిగిన వ్యక్తి, ప్రజల యొక్క ప్రేమ-ఆప్యాయతలు చూరగొన్న వ్యక్తిగా వున్న ఆయనకు ప్రజల అందరి కోరిక మేరకు గుణదలలోని పడవల రేవు జంక్షన్ మధ్యలో "దేవినేని నెహ్రూ" గారి విగ్రహం ఏర్పాటు చేయుటకుగాను ప్రతిపాదించుచున్నాను.

****

**ది.16-05-2017 మంగళవారం ఉదయం గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

73/73- విజయవాడ నగరపాలక సంస్థ నందలి సర్కిల్-II రెవిన్యూ విభాగము నందు A7 జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన శ్రీ పి.మధుసూధనరావు గారు ఆస్థి పన్ను అసెస్మెంట్ నెంబర్లు: 183963 మరియు 180621 లకు సంబంధించిన డిమాండ్‌పై విధించిన వడ్డీ భాగమును కంప్యూటర్ నుండి తొలగించి నగరపాలక సంస్థకు నష్టము కలిగించినారని అసిస్టెంట్ కమీషనర్-II వారు రిపోర్టుచేసినందున సదరు ఉద్యోగిపై క్రమశిక్షణా చర్యలు గైకొను నిమిత్తము ఆరోపణలు బనాయించడమైనది. సదరు ఆరోపణలపై విచారణ జరుపు నిమిత్తము విచారణాధికారిని నియమించగా, విచారణ జరిపిన తదుపరి వారిపై మోపబడిన ఆరోపణలు ఋజువైనట్లుగా రిపోర్టు సమర్పించినందున, క్రమశిక్షణా చర్యగా reduction to lower stage in the Time Scale of pay for a period of 3 years without cumulative effect and not adversary effecting his pension గా మైనర్ పనిష్మెంట్ విధించుచూ ది.22-12-2015న ఉత్తర్వులు జారీ చేయడమైనది.

సదరు ఉత్తర్వులను పురస్కరించుకొని శ్రీ పి.మధుసూధన రావు, జూనియర్ అసిస్టెంట్ గారు ది.03-02-2017న గల తన అప్పీలు నందు ఆస్థి పన్ను అసెస్మెంట్ నెంబర్లు: 183963 మరియు 180621 లకు సంబంధించిన డిమాండ్‌పై విధించిన వడ్డీ భాగమును కంప్యూటర్ నుండి తొలగించుటలో తన ప్రమేయము లేదని విచారణాధికారి వారికి నివేదించినప్పటికీ తన వివరణను అంగీకరించలేదనియూ, తనకు విచారణ నివేదిక అందించకుండా తనకు పనిష్మెంట్ విధించుట జరిగినదనియూ, కావున తనకు విధించిన శిక్షను మానవతా ధృక్పదముతో రద్దు చేయవలసినదిగా కోరినారు.

కావున, శ్రీ పి.మధుసూధనరావు, జూనియర్ అసిస్టెంట్‌కు విధించిన శిక్షను రద్దుపరచవలసినదిగా కోరిన అప్పీలుపై తగు నిర్ణయము కొరకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C24-104054/2017)

74/74- దరఖాస్తుదారులు 1) శ్రీ మేదరమెట్ల నాగేశ్వర రావు, తండ్రి: సుబ్బయ్య, 2) శ్రీమతి మేదరమెట్ల కృష్ణ కుమారి, భర్త: నాగేశ్వర రావు తమ దరఖాస్తులో పటమటలోని ఎన్.టి.ఎస్. నెం.166/1ఎ1, డోర్ నెం.59ఎ-21-4/1, హైస్కూలు రోడ్డు, పటమట నివాస వినియోగము నుండి వాణిజ్య (కమర్షియల్) ఉపయోగమునకు భూమి వినియోగ మార్పిడి చేయవలసినదిగా కోరియున్నారు.

ఇందుపై టౌన్ సర్వేయర్ గారి రిమార్కుల ప్రకారము ప్రతిపాదిత స్థలము పటమట గ్రామములోని రీ-సర్వే నెం.166/1ఎ1 నందు భాగము అయి మెట్ట భూమిగా సర్వే రికార్డుల యందు వున్నది. సదరు స్థలము నందు ఏ విధమైన ప్రభుత్వ భూమి ఆక్రమణ లేదు. సదరు స్థలము భూమిపై తనిఖీ చేయగా, మొత్తము 878.31 చ.గ.లు లేక 734.35 చ.మీ. స్థలము వున్నది మరియు ప్రతిపాదిత స్థలమునకు తూర్పు వైపున గల రోడ్డు వెడల్పు 60'-00" అయి వున్నది. 14,609.6 చ.మీ.లుగా వున్నదని తెలిపియున్నారు.

జోనల్ డెవలప్మెంట్ ప్లాను (ZDP) ప్రకారము సదరు స్థలము రెసిడెన్షియల్ ఉపయోగముగా మార్కు చేయబడినది. మరియు సదరు స్థలము సమీపములో చిన్న షాపులు కూడా వున్నవనియూ అభివృద్ధి చెందిన రోడ్డు కలిగి వున్నదని మరియు సదరు స్థలమునకు రోడ్డు దారి కలిగివున్నది. సదరు ఏరియా వాణిజ్య భవనాల నిర్మాణములో అభివృద్ధి చెందివున్నది. గతములో చాలా కాలము క్రితము నివాస యోగ్యముగా ఉపయోగించబడి వున్నది. సదరు స్థలము వాణిజ్య యోగ్యముగా చేయు అవకాశము వున్నది.

ప్రభుత్వము వారు కమీషనరు, సి.ఆర్.డి.ఏ., వారు నెం.CRDA-11025/5/2016-AD-9, Dt.25-05-2016 గల లేఖలో ప్రభుత్వము వారు G.O.Ms.No.95, MA & UD వారు dt.23-04-2016 గల ఉత్తర్వులలో భూ వినియోగ మార్పిడి అధికారాలను CRDA పరిధిలో CRDA వారికి డెలిగేట్‌చేసి వున్నట్లు తెలుపుచూ, భూ వినియోగ మార్పిడి (CLU) దరఖాస్తులను నిర్ణీత ఫార్మెట్లలో పూర్తిచేసి ఈ క్రింద తెలిపిన వాటితో ప్రతిపాదన పంపవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై డిటైల్డ్ టౌన్ సర్వే ప్రకారము ఎన్.టి.ఎస్. నెం.166/1ఎ1, డోర్ నెం.59ఎ-21-4/1, హైస్కూలు రోడ్డు, పటమట మొత్తము 878.31 చ.గ. లేక 734.35 చ.మీ. స్థలమునకు తూర్పు వైపున గల రోడ్డు వెడల్పు 60'-00" అయి స్థలము దరఖాస్తుదారులు కోరిన విధంగా నివాస వినియోగం నుండి వాణిజ్య వినియోగమునకు భూ వినియోగ మార్పిడి చేయుటకు నిర్ణీత ఫీజు వసూలుచేసి కమీషనర్, సి.ఆర్.డి.ఏ., వారికి పంపుటకు నిర్ణీత ఫార్మెట్లలో పూర్తిచేసి ఈ క్రింది తెలిపిన వాటితో ప్రతిపాదన పంపవలసివున్నది:

1. కౌన్సిల్ తీర్మానము
2. ట్రాఫిక్ అసెస్మెంట్ రిపోర్టు.

ఎన్.టి.ఎస్. నెం.166/1ఎ1, డోర్ నెం.59ఎ-21-4/1, హై స్కూలు రోడ్డు, పటమట మొత్తము 878.31 చ.గ. లేక 734.35 చ.మీ. స్థలమునకు తూర్పు వైపున గల రోడ్డు వెడల్పు 60'-00" అయి స్థలము 1) శ్రీ మేదరమెట్ల నాగేశ్వర రావు, తండ్రి: సుబ్బయ్య, 2) మేదరమెట్ల కృష్ణ కుమారి, భర్త: నాగేశ్వర రావు కోరిన విధంగా నివాస ఉపయోగం నుండి వాణిజ్య (కమర్షియల్) ఉపయోగమునకు భూమి వినియోగ మార్పిడి చేయుటకు ప్రతిపాదనను కమీషనర్, సి.ఆర్.డి.ఏ., వారికి పంపుటకు కౌన్సిల్ వారి నిర్ణయము కోరుతూ ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి2-147230/2014)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

75/75 - విజయవాడ రూరల్ మండలాలైన గొల్లపూడిలోని సర్వే నెంబర్లు: 358/1సి, 358/2సి, 362/1ఎ, 362/1బి, 366/1ఎ, 376/1, 377/1, 377/2, 377/3, 377/4, 378/1, 378/3, 378/4, 378/5, 379/1ఎ, 380/1ఎ, 389/1, 360 పార్టు, 363, 364, 365, 368, 367, 361/3ఎ, 362/1సి, 374/2, 378/2ఎ, 379/1బి1, 380/1ఎ2, 380/1బి, 389/2బి2, 389/1బి2 విస్తీర్ణం ఎకరా.65.40 సెంట్లు మరియు జక్కంపూడి గ్రామ పంచాయితీలోని సర్వే నెంబర్లు: 211/1, 214/2, 215/1, 215/2ఎ, 216/2ఎ, 217/1, 217/2ఎ, 221/2, 246/2ఎ, 246/2బి, 215/3ఎ, 215/2, 217/2, 247/1ఎ, 247/1బి, 247/2ఎ, 247/2బి, 247/3, 247/4ఎ, 247/4బి విస్తీర్ణ ఎకరా.50.31 సెంట్లు వెరశి మొత్తము ఎకరా.115.71 సెంట్లు.

విజయవాడ పట్టణములో ఆక్రమణదారుల మరియు రోడ్డు వెడల్పు చేయు నిమిత్తము తొలగించబడిన గృహములకు బదులుగా పునరావాసముగా పై సర్వే నెంబర్లలో నిర్మించబడిన JnNURM & BUSP పథకముల క్రింద కేటాయించబడిన గృహముల సముదాయము మొత్తము 8 వేల యూనిట్లు నిర్మించబడినవి. సదరు భవన సముదాయము కొరకు మరియు మౌళిక వసతులు మరియు ఇతర అభివృద్ధి పనులకు విజయవాడ నగరపాలక సంస్థకు 2011వ సంవత్సరము నుండి 2017వ సంవత్సరము వరకు రూ.218.95 కోట్లు ఖర్చు అయినది.

గొల్లపూడి పంచాయితీ వారు సదరు కాలనీని విజయవాడ నగరపాలక సంస్థ నందు విలీనం చేయుటకు గ్రామ పంచాయితీ తీర్మానము నెం.174, తేది: 28-11-2016న ఏకగ్రీవముగా ఆమోదించుతూ సదరు కాలనీ నందు పని చేయుచున్న గ్రామ పంచాయితీ కాంట్రాక్టు సిబ్బందికి విజయవాడ నగరపాలక సంస్థ నందు పని కల్పించవలసినదిగా కోరుతూ తీర్మానించినారు.

జక్కంపూడి పంచాయితీవారు పై కాలనీని విజయవాడ నగరపాలక సంస్థ నందు విలీనం చేయుటకు గ్రామ పంచాయితీ తీర్మానం నెం.74, తేది: 18-11-2016న ఏకగ్రీవముగా ఆమోదించినారు.

కావున, జక్కంపూడి మరియు గొల్లపూడి పంచాయితీలలోని పై సర్వే నెంబర్లలో ఉదహరించిన JnNURM కాలనీ & BSUP కాలనీలను విజయవాడ నగరపాలక సంస్థ నందు విలీనం చేయు అంశముపై ప్రభుత్వం వారికి ప్రతిపాదనలు పంపు విషయమై తగు నిర్ణయము తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందు వుంచడమైనది.
(Rc.G1-113220/2017)

76/76 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని అజిత్‌సింగ్‌నగర్‌లో G+3 JnNURM - BSUP స్కీము మరియు ప్యాకేజి-8 నందు 256 ఇళ్ళకు వ్యక్తిగత గృహములకు విద్యుత్తు సరఫరా కొరకు APSPDCL వారు 33/11KV సబ్ స్టేషన్ నిర్మాణము చేయుటకు ఎకరా. 0.15 సెంట్లు నుండి ఎకరా. 0.20 సెంట్లు వరకు గల స్థలమును కోరియున్నారు.

అందుపై పై అధికారుల ఆదేశముల మేరకు అజిత్‌సింగ్‌నగర్ నందు గల ఎక్సెల్ ప్లాంటులో గల ఖాళీ స్థలములో ప్రతిపాదిత రోడ్డుకు (60'-0" అడుగులు) ఉత్తరం వైపున ప్రతిపాదించిన స్థలము సర్వే రికార్డు ప్రకారం రెవెన్యూ వార్డు నెం.15, బ్లాకు నెం.10, ఎన్.టి.ఎస్. నెం.3 నందు భాగముగా PWD పోరంబోకు స్థలముగా వున్నది. మరియు ఆ

రోడ్డుకు దక్షిణం వైపు ప్రతిపాదించిన స్ధలము సర్వే రికార్డు ప్రకారం రెవెన్యూ వార్డు నెం.15, బ్లాకు నెం.10, ఎన్.టి.ఎస్.నెం.4 భాగముగా PWD పోరంబోకు స్ధలముగా వున్నది.

కావున, ప్రస్తుతం విజయవాడ నగరపాలక సంస్థ ఆధీనములో వున్న ఎక్సెల్ ప్లాంటులో వున్న రెండు ఖాళీ స్ధలములలో ఒక స్ధలమును APSPDCL వారికి మార్కెట్ ధరపై కేటాయించుటకు ప్రభుత్వం వారి అనుమతి పొందుటపై తగు నిర్ణయము తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందు వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

[Rc.E12-104053/17 (G1)]

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్ధ.

**ది.16-05-2017 మంగళవారము ఉదయము గం.10.30ని.లకు జరిగిన విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు**

**సభ్యుల హాజరు**

1. శ్రీ కోనేరు శ్రీధర్,
   మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ గోగుల వెంకట రమణా రావు,
   డిప్యూటీ మేయరు.
3. శ్రీమతి పిన్నమనేని శివరంజని
4. శ్రీమతి అపర్ణ దేవినేని
5. శ్రీ బొప్పన భవకుమార్
6. శ్రీమతి దాసరి మల్లేశ్వరి
7. శ్రీమతి కంచర్ల నాగ వెంకట శేషారాణి
8. శ్రీమతి షేక్ సహేరా బాను
9. శ్రీమతి దోమకొండ జ్యోతి
10. శ్రీ జాస్తి సాంబశివరావు
11. శ్రీ మహమ్మద్ నజీర్ హుస్సేన్
12. శ్రీమతి వీరంకి కృష్ణకుమారి
13. శ్రీమతి కొత్త రమాదేవి
14. శ్రీ కావటి దామోదర రావు
15. శ్రీ మద్దా శివ శంకర్
16. శ్రీమతి చోడిశెట్టి సుజాత
17. శ్రీమతి పాల ఝాన్సీలక్ష్మి
18. శ్రీమతి కోసూరు శైలజ
19. శ్రీ నెలిబండ్ల బాలస్వామి
20. శ్రీ పల్లెం రవికుమార్
21. శ్రీ గొరిపర్తి వెంకట నరసింహారావు
22. శ్రీ చందన సురేష్
23. శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు
24. శ్రీ గుండారపు హరిబాబు
25. శ్రీ షేక్ హబీబుల్లా
26. శ్రీ యేదుపాటి రామయ్య
27. శ్రీమతి బట్టిపాటి సంధ్యా రాణి
28. శ్రీమతి గుర్రం కనకదుర్గ
29. శ్రీమతి నాగోతి నాగమణి
30. శ్రీమతి కొరికాని అనురాధ
31. శ్రీ వెణుతురిమిల్లి హరనాధ స్వామి
32. శ్రీమతి సుకాశి సరిత
33. శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ
34. శ్రీమతి షేక్ బీ జాన్‌బి
35. శ్రీమతి గాదె ఆదిలక్ష్మి
36. శ్రీ కొణపర్తి వెంకటేశ్వర రావు
37. శ్రీ ఉత్తమ్‌చంద్ భండారి
38. శ్రీ షేక్ ఆసిఫ్
39. శ్రీమతి పైడిమాల సుభాషిణి
40. శ్రీ ముప్పా వెంకటేశ్వర రావు
41. శ్రీ కాకు మల్లిఖార్జున యాదవ్
42. శ్రీ ఆత్కూరి రవికుమార్
43. శ్రీ పిన్నంరాజు త్రిమూర్తి రాజు
44. శ్రీ గండూరి మహేష్
45. శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల
46. శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి
47. శ్రీ బుల్లా విజయకుమార్
48. శ్రీమతి కోటిబోయిన దుర్గా భవాని
49. శ్రీమతి ఎరుబోతు శ్రావణి
50. శ్రీమతి మహ్మద్ కరీమున్నీసా
51. శ్రీమతి పిరియా జగదాంబ
52. శ్రీమతి బుగత ఉమామహేశ్వరి
53. శ్రీ నందెపు జగదీష్
54. శ్రీమతి అవుతు శ్రీశైలజ

కో- ఆప్టెడ్ సభ్యులు :

1. శ్రీమతి కొక్కిలిగడ్డ దేవమణి
2. శ్రీ కోలపల్లి గణేష్
3. శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి

సభకు గౌరవ మేయరు శ్రీ కోనేరు శ్రీధర్ గారు అధ్యక్షత వహించినారు.

**సంతాప తీర్మానము:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరియు మన విజయవాడ నగరాభివృద్ధికి సేవలందించిన మాజీ మంత్రివర్యులు శ్రీ దేవినేని రాజశేఖర్ (నెహ్రూ) గారు ది.17-4-2017న మరణించినారు. వారి ఆత్మకు శాంతి కలగాలనీ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ ఈ కౌన్సిల్ తీర్మానించడమైనది.

| | |
|---|---|
| 1/1 | ధృవపరచడమైనది. |
| 2/2 | ప్రశ్నలు - సమాధానములు. |
| 3/3 | ఆమోదించడమైనది.<br>పై తీర్మానమును వ్యతిరేకించుచూ వై.యస్.ఆర్.సి.పి., కార్పోరేటర్ల తరపున శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, వై.యస్.ఆర్.సి.పి. ఫ్లోర్ లీడర్ గారు వారి అసమ్మతిని "డిసెంట్ నోట్" ద్వారా తెలియపర్చినారు. |
| 4/4 | ఆమోదించడమైనది.<br>పై తీర్మానమును వ్యతిరేకించుచూ వై.యస్.ఆర్.సి.పి., కార్పోరేటర్ల తరపున శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, వై.యస్.ఆర్.సి.పి. ఫ్లోర్ లీడర్ గారు వారి అసమ్మతిని "డిసెంట్ నోట్" ద్వారా తెలియపర్చినారు. |
| 5/5 | ఆమోదించడమైనది.<br>పై తీర్మానమును వ్యతిరేకించుచూ వై.యస్.ఆర్.సి.పి., కార్పోరేటర్ల తరపున శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, వై.యస్.ఆర్.సి.పి. ఫ్లోర్ లీడర్ గారు వారి అసమ్మతిని "డిసెంట్ నోట్" ద్వారా తెలియపర్చినారు. |
| 6/6 | ఆమోదించడమైనది.<br>పై తీర్మానమును వ్యతిరేకించుచూ వై.యస్.ఆర్.సి.పి., కార్పోరేటర్ల తరపున శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, వై.యస్.ఆర్.సి.పి. ఫ్లోర్ లీడర్ గారు వారి అసమ్మతిని "డిసెంట్ నోట్" ద్వారా తెలియపర్చినారు. |
| 7/7 | వాయిదా వేయడమైనది. |
| 8/8 | వాయిదా వేయడమైనది. |
| 9/9 | వాయిదా వేయడమైనది. |
| 10/10 | వాయిదా వేయడమైనది. |
| 11/11 | వాయిదా వేయడమైనది. |
| 12/12 | వాయిదా వేయడమైనది. |
| 13/13 | ఆమోదించడమైనది. |
| 14/14 | నగరపాలక సంస్థ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా మెట్రో ప్రాజెక్ట్ వారే భరాయించవలసినదిగా తీర్మానించడమైనది. |
| 15/15 | ఆమోదించడమైనది. |
| 16/16 | ఆమోదించడమైనది.<br>ఈ తీర్మానమునకు నిరసనగా శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, వై.యస్.ఆర్.సి.పి. ఫ్లోర్ లీడర్, వై.యస్.ఆర్.సి.పి., సభ్యులు మరియు శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, సి.పి.ఐ., (యం.) సభ్యురాలు సభ నుండి వాకౌట్ చేసినారు.<br>ఈ తీర్మానమును వ్యతిరేకిస్తూ, శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, సి.పి.ఐ., (యం.) సభ్యురాలు తమ నిరసనను రికార్డు చేయవలసినదిగా కోరినారు. |
| 17/17 | ఆమోదించడమైనది. |
| 18/18 | ఆమోదించడమైనది. |
| 19/19 | ఆమోదించడమైనది. |
| 20/20 | ఆమోదించడమైనది. |
| 21/21 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 22/22 | HMC మునిసిపల్ యాక్టు ప్రకారం అమలు చేయవలసినదిగా అధికారులకు తెలియచేయడమైనది. |
| 23/23 | ఆఫీసు వారు తగిన చర్యలు తీసుకోవలసినదిగా తెలియచేయడమైనది. |

| | |
|---|---|
| 24/24 | ఆమోదించడమైనది. |
| 25/25 | రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఆమోదించడమైనది. |
| 26/26 | NBCC Norms ప్రకారం తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరడమైనది. |
| 27/27 | తుమ్మలపల్లి కళాక్షేత్ర కమిటీకి పరిశీలనార్ధము పంపడమైనది. |
| 28/28 | ఆఫీసు వారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తెలియచేయడమైనది. |
| 29/29 | ఆమోదించడమైనది. |
| 30/30 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 31/31 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 32/32 | ఆమోదించడమైనది. |
| 33/33 & 60/60 | ఆమోదించడమైనది. |
| 34/34 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 35/35 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 36/36 | ఆమోదించడమైనది. |
| 37/37 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 38/38 | ఆఫీసు వారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరడమైనది. |
| 39/39 | ఆఫీసు వారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరడమైనది. |
| 40/40 | ఆఫీసు వారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరటమైనది. |
| 41/41 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 42/42 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 43/43 | సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరడమైనది.<br>ఈ తీర్మానమునకు వ్యతిరేకముగా శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, సి.పి.ఐ., (యం.) సభ్యురాలు తమ నిరసనను రికార్డు చేయవలసినదిగా కోరినారు. |
| 44/44 | ఆఫీసు వారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరడమైనది. |
| 45/45 | ఆఫీసు వారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరడమైనది. |
| 46/46 | ఆఫీసు వారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరడమైనది. |
| 47/47 | ఆఫీసు వారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరడమైనది. |
| 48/48 | ఆమోదించడమైనది. |
| 49/49 | ఆమోదిస్తూ పార్కు అభివృద్ధి కొరకు కంట్రిబ్యూషన్ చెల్లించవలసినదిగా కోరడమైనది. |
| 50/50 | ఆఫీసు వారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరడమైనది. |
| 51/51 | ఆఫీసు వారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరడమైనది. |
| 52/52 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 53/53 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 54/54 | సంబంధిత అధికారులు చర్య తీసుకోవలసినదిగా కోరడమైనది. |
| 55/55 | అధికారులను తగిన చర్యలు తీసుకోవలసినదిగా కోరడమైనది. |
| 56/56 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 57/57 | ఆమోదించడమైనది. |
| 58/58 | ఆమోదించడమైనది. |
| 59/59 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |

| | |
|---|---|
| 61/61 | సంబంధిత అధికారులు చర్యలు చేపడుతున్నందు వలన ప్రతిపాదన చేయవలసిన అవసరం లేదని తెలియజేయడమైనది. |
| 62/62 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 63/63 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 64/64 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 65/65 | సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవలసినదిగా తెలియజేయడమైనది. |
| 66/66 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 67/67 | సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవలసినదిగా తెలియజేయడమైనదే. |
| 68/68 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 69/69 | స్పోర్ట్సు కమిటీ వారికి బదలాయించడమైనది. |
| 70/70 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 71/71 & 72/72 | ఆమోదించడమైనది. |
| 73/73 | ఆఫీసు వారి సూచనను ఆమోదించడమైనది. |
| 74/74 | ఆఫీసు వారి సూచనను ఆమోదించడమైనది.<br>పై తీర్మానమును వ్యతిరేకించుచూ వై.యస్.ఆర్.సి.పి., కార్పోరేటర్ల తరపున శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, వై.యస్.ఆర్.సి.పి. ఫ్లోర్ లీడర్ గారు వారి అసమ్మతిని "డిసెంట్ నోట్" ద్వారా తెలియపర్చినారు. |
| 75/75 | ఆఫీసు వారి సూచనను ఆమోదించడమైనది. |
| 76/76 | ఆఫీసు వారి సూచనను ఆమోదించడమైనది. |

గౌరవ మేయర్ గారి ప్రకటనతో సాయంత్రము గం.5.00 లకు
సమావేశము ముగిసినది.

సం./- కోనేరు శ్రీధర్,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు //

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.